స్థాపితము 1928 అక్షర్ నెం. ఎ- 93

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 71 | హైదరాబాద్ 16-3-63 శనివారం | 4 పేజీలు 7 నయాపైసలు

### సైప్రస్ నుండి కంచర గాడిదల సప్లయి

బొంబాయి, మార్చి 15: భారత సైనికాధికారుల అవసరాలకుగాను ప్రత్యేక తరహా మేలురకపు కంచరగాడిదలను సప్లయిచేయడానికి సైప్రస్ ప్రభుత్వము తలపోసినట్లు సైప్రస్ ఉపాధ్యక్షుడు డా॥ కుచుక్ పేర్కొన్నట్లు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు- డా॥ కుచుక్ తన భారత పర్యటన ముగించుకొని వెళ్ళిపోతూ భారతదేశ రక్షణకృషికి తమదేశపు సంపూర్ణ సహకారాన్ని ప్రకటించారు- మేలురకపు కంచరగాడిదలకు సైప్రస్ ప్రసిద్ధి- ఈ కంచరగాడిదలు 18వేల అడుగుల ఎత్తు ప్రదేశాలలో కూడా పనికివస్తాయి.

### కేరళలో యంత్రపరికరాల కర్మాగారం

న్యూఢిల్లీ, మార్చి 15

కేరళ రాష్ట్రంలో యంత్రపరికరాల కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం సిద్ధాంతరీత్యా ఆమోదించినట్లు తెలుస్తున్నది. తగు విదేశీమారక దక్షిణ్యం లభించగానే కర్మాగారం నిర్మాణం చేపట్టబడుతుందట. తెలుగూరులోని హిందూస్థాన్ యంత్రపరికరాల కర్మాగారంచే తమిళనాడులోనే యీ కేరళ కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారనీ ఇప్పటికే పంజాబులో ఒక ప్లాంటు ఏర్పాటుకువారు పూనుకున్నారనీ తెలుపబడింది.

# ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధం అమలుకు చర్యలు

## రాష్ట్ర ప్రభుత్వ మద్యనిషేధ విధానంలో మార్పుండదు

### మద్యపాన నిరోధానికై నిషాబంది లోక కార్యక్షేత్రాల ఏర్పాటుకు నిర్ణయం: మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 15

మద్యపాననిషేధం యథారీతిగా మార్పులేమీలేకుండానే అమలుపరచబడుతుందనీ అయితే మద్యపాన చట్టము క్రింద జరిగే నేరాల నిరోధానికి శిక్షలను అమలుపరిచేందుకు ప్రభుత్వము పూనుకుంటుందనీ నేడు రాష్ట్రఎక్సయిజు శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఆంధ్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుత మద్యనిషేధ విధానంలో ఎట్టి మౌలికమైన మార్పులూ చేయబోదు. ఆంధ్రప్రాంతంలోగల మద్యనిషేధాన్ని ఎత్తివేయడం కాని లేక తెలంగాణాలో క్రొత్తగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడంగాని జరుగదు. అని రాష్ట్ర మద్యనిషేధ మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

ప్రభుత్వంఆంధ్ర ప్రాంతంలోమద్యనిషేధాన్ని అన్నిరకాల అమలుజరపడానికి అవసరమైన చర్యలు అన్నింటిని తీసుకోగలదు. ప్రభుత్వం మద్యనిషేధ చట్టాన్ని సవరించి మద్యనిషేధ నేరాలకు శిక్షలు తీవ్రంగా ఉండేలా చేయగలదు అని శ్రీ అప్పారావుగారు తెలిపారు. రు. 1.02 కోట్ల మేరకు మద్యనిషేధం రు. 8.84 కోట్ల వివిధ వర్గాల సంక్షేమశాఖ పద్దుల శాసనసభలో ప్రతిపాదిస్తూ పైవిధంగా తెలిపారు.

ప్రజలను మద్యపాన దురభ్యాసం నుండి తప్పించడానికి నిషాబందితోకార్యక్షేత్రాలు మద్యనిషేధ ప్రచారానికై ఏర్పరచబడుతాయని ఈ క్షేత్రాలు తొలుత తెలంగాణా ప్రాంతంలో ఏర్పాటవుతాయని శ్రీ అప్పారావు అన్నారు. మద్యపాన నేరాలను దొంగసారా తట్టి కేసులను తగ్గించడానికి ప్రభుత్వం కృష్ణా జిల్లాలో ఒక పైలెట్ స్కీమును అమలుపరచబడుతున్నదన్నారు. ఇక్కడ గూడా మద్యనిషేధ ప్రచార కార్యకర్తల సహాయం తీసుకోబడుతోంది.

సహకార సంఘాలకు నీరాదుకాణాల కౌలుకు ఇచ్చే అదుపు ప్రభుత్వం ఈ దుకాణాల హక్కులకు పెట్టదలుస్తున్నదని ప్రస్తుత నీరా సహకార సంఘాలు పరిగా పనిచేయడంలేదని హక్కులకు పెట్టడంవల్ల ఇప్పటికన్నా ఎక్కువ ఆదాయం ప్రభుత్వానికి రాగలదని మంత్రిఅభిప్రాయపడినారు.

నాటుసారా ఉత్పత్తి వ్యవహారాన్ని గట్టిగా ఎదుర్కొని ఈ వ్యాపారాన్ని నిర్మూలించాలని ఇది క్లిష్టమైన అంశమేనని మంత్రి అప్పారావుగారు అన్నారు.

పరిశ్రమలకై ఉపయోగించే ఆల్కహాలుపై గ్యాలనుకు రు. 70 నిషేచర్డు స్పిరిట్‌పై గ్యాలనుకు రూపాయి చొప్పున ఎక్సైజు పన్ను వేయబడుతున్నదని వీరు సూచించారు.

బొంబాయి పద్ధతిలో రాష్ట్రప్రభుత్వం అటవీసహకారసంఘాల ఏర్పరచబడుతున్నదని వీనివల్ల గిరిజనులకు లాభముండగలదని ఈనిజములకు లాభపడి బ్లాక్ మార్కెటులో అమ్మకమవుతున్నట్లు పేర్కొని ఇదినిరోధింపబడాలని శ్రీ దశరథరామిరెడ్డి (కాం) కోరారు-

పెడ్డాల్లు కుళాలు తరగతులు ఆదిమజాతుల పాఠశాలు ప్రభుత్వము పనుకూర్చిన సౌకర్యాలను అర్థికంగా వెనుకబడిన వారందరికి వర్తింపజేయాలని పలువురు సూచించారు.

రు.4లక్షల ఖర్చుతో మూడు వందల ఎకరాలలో కాఫీతోటలు వేయబడినవి.

ఆంధ్రప్రాంతంలోని వెనెన్సిప్రాంతాల కయిగల పెడ్యూల్డుతెగల సహకార హైజాక్స్ కార్పొరేషన్ కార్యకలాపాల తెలంగాణాప్రాంతానికి వర్తింపజేయ ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదని ఈ మంత్రి తెలిపారు.

శ్రీయుతులు ఎస్-ఆర్- దాట్ల (కమ్యూ), నిహెచ్- కాలిరెడ్డి (యు-డి-ఎఫ్)లు మద్యనిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీ ఎం-రామగోపాల రెడ్డి (ఎస్-డి), కె- నుల్లా రెడ్డి (యు-డి-ఎఫ్) ఎత్తివేయరాదనీ కోరారు-

నీరాదుకాణాలను వేలంపేపేవద్దకి పనికిరాదని యీదుకాణాల్లో నీరా కాక కల్లుకూడా అమ్ముగల ప్రమాదముంటుందని శ్రీ దశరథ రామిరెడ్డి (కాం)అన్నారు-శ్రీ మల్లారెడ్డి నీరు న్నంత త్వరగా తెలంగాణాప్రకూడా మద్యనిషేధాన్ని అమలు పరచాలని అభ్యర్థించారు- మద్యనిషేధము అమలుకు ప్రయోగచర్యగా కొన్నిఉత్తమ పంచాయతులకు అప్పజెప్పాలని శ్రీ టి- వి- ఎస్- చలపతిరావు (కాం) అన్నారు-

ప్రభుత్వభంజరుభూముల్ని భూములేని పేదవారికి పంచాలని సైనిక కుటుంబాలకోసమైతే ధనిక భూస్వాముల నుండి ప్రభుత్వం సేకరించవచ్చు నని శ్రీ జి-రామారావు (కమ్యూ) అన్నారు- అంటరానితనాన్ని రూపుమాపే కృషికయి మతిమతులయిన సాంఘిక కార్యకర్తలను ప్రచారానికి ఉంచాలని శ్రీ వి-గున్నయ్య (కాం) అన్నారు-విదేశీసంస్థలవారు సాంఘిక సేవాసంస్థలకు సప్లయిచేస్తున్న పాలపొడి బ్లాక్ మార్కెటులో అమ్మకమవుతున్నట్లు పేర్కొని ఇదినిరోధింపబడాలని శ్రీ దశరథరామిరెడ్డి (కాం) కోరారు-

నిన్న లోకసభలో కేంద్ర మంత్రులందరు విద్యుచ్ఛక్తి, నీటి బిల్లుల మొత్తాలను మంత్రి శ్రీ ఖన్నా ప్రకటించారు- ఆ ప్రకటన ప్రకారము శ్రీ సేన్ విద్యుచ్ఛక్తి వాడకము నెలకు రు-500లకు పైనే ఉన్నది-ఇంతఎక్కువ మొత్తాలకు ఎలా బిల్లువేసిందీ తనతో యీ విషయాలు ఆలోచించకుండానే ఎలా తెలిస్తున్నదీ విచారణజరపాల్సిందిగా శ్రీ సేన్ గృహవసతులమంత్రిని కోరినట్లు కూడా తెలుస్తున్నది.

శ్రీ సేన్ ఈవిషయములో తనఅభిప్రాయమ పేర్కొంటూ ప్రధానికి కూడా లేఖ వ్రాశారు.

పరైవ తప్పక లేకుండా బిల్లుల్ని చెల్లించితే పాఠశాలు గృహవసతుల శాఖదేగాని తనదికాదని శ్రీ సేన్ అన్నారుకూడా.

శ్రీ సేన్ శాఖ మరికొందరు మంత్రులు కూడా ఇలా తమ విద్యుచ్ఛక్తి నీటివాడకాలనుగురించి తమకు తెలుపకుండానే వివరాలు తమను అడుగకుండానే బహిరంగముగా ప్రచారము చేసేందుకు ఆదేశములు తెలుపుతూ ప్రధానికి లేఖలు వ్రాశారట.

అక్టోబర్ 10 (1962) నుండి నవంబరు 7 (1962) వరకూ శ్రీ అశోక కుమార సేన్ ఇంటిలో విద్యుచ్ఛక్తి నీటివాడకము బిల్లు రూ. 1184 60 లు అయినట్లు నిన్న శ్రీ ఖన్నా ప్రకటించినందుకు శ్రీ సేన్ నేడు ప్రత్యేకించి ఆదేశము తెలిపారు. అంతకు పూర్వము వేసవిలో ఏర్‌కండిషనర్లు మున్న గునవి వాడినా బిల్లు నెలకు రూ. 800 అయితే అతకుపాత అశ్రద్ధగా ఎందుకు పెరిగిందని వి-వి-డబ్ల్యు-డి-ని విచారించి తీరాల్సిందని శ్రీ సేన్ అన్నారు.

విద్యుచ్ఛక్తి నీటి బిల్లుల వ్యవహారం కూడా గృహవసతులశాఖ తెచ్చిన "టీ కప్పులో తుఫాను" వంటిదని శ్రీ సేన్ ప్రధానికి వ్రాసిన లేఖలో ఉదాహరించారు.

మంత్రుల కుటుంబాల వాడకానికి వారి సిబ్బంది వాడకానికిగాను విడివిడి మీటర్లు ఉంటే మంత్రుల సొంత వాడకము చాలా తక్కువ అని తేలగలదనికూడా శ్రీ సేన్ సూచించారు.



రాష్ట్ర ప్రజారోగ్యశాఖ తరపున యీనెల 6వ తేదీన ముఖ్యమంత్రికి రు. 7415.46 చెక్కును జాతీయ రక్షణ నిధికిగాను సమర్పించి పంపుడు తీసిన చిత్రము.

## శ్రీఖన్నాపై శ్రీసేన్ మున్నగువారి కీనుక

### తమతమ విద్యుచ్ఛక్తి, నీటివాడకం బిల్లుల వివరాలు బహిరంగ పరిచినందుకు

న్యూఢిల్లీ, మార్చి 15

తమ ఇంట వాడకమౌతున్న విద్యుచ్ఛక్తి, నీటి బిల్లుల మొత్తాలనుగురించి నిన్న లోకసభలో గృహవసతుల శాఖ మంత్రి శ్రీ మెహర్చంద్ ఖన్నా ప్రకటించిన వివరాలను న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ-కె-సేన్ ఖాతాలతోసహా పట్టు తెలుస్తున్నది-

నిన్న లోకసభలో కేంద్ర మంత్రులందరు విద్యుచ్ఛక్తి, నీటి బిల్లుల మొత్తాలను మంత్రి శ్రీ ఖన్నా ప్రకటించారు- ఆ ప్రకటన ప్రకారము శ్రీ సేన్ విద్యుచ్ఛక్తి వాడకము రూ. 1184 60 లు అయినట్లు నిన్న శ్రీ ఖన్నా ప్రకటించినందుకు శ్రీ సేన్ నేడు ప్రత్యేకించి ఆదేశము తెలిపారు. అంతకు పూర్వము వేసవిలో ఏర్‌కండిషనర్లు మున్న గునవి వాడినా బిల్లు నెలకు రూ. 800 అయితే అతకుపాత అశ్రద్ధగా ఎందుకు పెరిగిందని వి-వి-డబ్ల్యు-డి-ని విచారించి తీరాల్సిందని శ్రీ సేన్ అన్నారు.

విద్యుచ్ఛక్తి నీటి బిల్లుల వ్యవహారం కూడా గృహవసతులశాఖ తెచ్చిన "టీ కప్పులో తుఫాను" వంటిదని శ్రీ సేన్ ప్రధానికి వ్రాసిన లేఖలో ఉదాహరించారు.

మంత్రుల కుటుంబాల వాడకానికి వారి సిబ్బంది వాడకానికిగాను విడివిడి మీటర్లు ఉంటే మంత్రుల సొంత వాడకము చాలా తక్కువ అని తేలగలదనికూడా శ్రీ సేన్ సూచించారు.

## నూనెగనుల అన్వేషణకోసం రష్యా యంత్రాలు

### 4½ కోట్ల విలువమేరకు సప్లయికిగాను చమురు సహజవాయువుల కమిషన్ ఒప్పంద

న్యూఢిల్లీ, మార్చి 15

చమురు సహజవాయువుల కమిషన్‌కు - రష్యాకు మధ్య నేడు జరిగిన ఒప్పందాల ప్రకారము మూనె గనుల అన్వేషణకు పనికివచ్చే నాల్గు కోట్ల విలువైన పరికరాలు ఇండియాకు రష్యా నుండి సప్లయి చేయబడగలవు.

నేటి ఒప్పందము ప్రకారము ఈ రకరకాల పరికరాలు నేటి నుండి 18 నెలల్లోగా ఇండియా చేరుకుంటాయి జియోఫిజికల్ ప్రిల్లింగ్, ప్రొడక్షన్ వర్క్‌షాప్, రవాణా వ్యవహారాలకు చెందిన పరికరాలు సప్లయిఅవుతాయి.

మూనె గనుల అన్వేషణ కార్యక్రమము విస్తరించేకొలదీ రష్యా నుండి తదితర దేశాల నుండి కూడా యంత్రాలు తెప్పించుకోవలసి వస్తుందనీ మన అవసరాలు లేమిటో ప్రస్తుతము చేరీలు చేయబడుతున్నదనీ తమురు సహజవాయువుల కమిషను ప్రతినిధి ఒకరన్నారు.

మరో 11కోట్ల రూపాయల విలువగల యంత్రాల సప్లయికి సంబంధించిన ఇంకో ఒప్పందం ముసాయిదాకూడా తయారు చేయబడి కమిషనుకు అందజేయబడినట్లు రష్యన్ కర్మాగారాలు తెలిపారు.

## రాజేంద్ర ప్రసాద్ స్మారక మందిరం

### సేట్ దామోదర స్వరూప్ పార్కులో నిర్మాణానికి నిర్ణయం

బరేల్లి, మార్చి 15

సేట్ దామోదర స్వరూప్ పార్కులో రాజేంద్ర ప్రసాద్ స్మారకమందిరం నిర్మించాలని స్థానిక గాంధీఅధ్యయన మండలి వారు నిర్ణయించారు. ఇందుకయి నేడు 11 మందితో ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఈ స్మారక మందిర నిర్మాణానికి గాను గాంధీ అధ్యయన మండలికి ఒక ప్రముఖ పార్టీ కమిటీ చేత్త రు.11000 విరాళం ఇచ్చారు.

## మే నెలలో శ్రీ సంజీవ రెడ్డి స్వర్ణోత్సవాలు

### మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అధ్యక్షతన కమిటీ ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 15

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వర్ణోత్సవ సంబరము ఒకటి చేసేందుకు జరిగిన నగర ప్రముఖులసమావేశంలో పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది.

మే చివరి వారంలో ఈ స్వర్ణోత్సవాలు జరుపబడతాయి. కమిటీ కార్యకర్తలు వీరు:

ఉపాధ్యక్షులు: మంత్రి మీరహ్మదలీఖాన్, డిప్యూటీ స్పీకర్ శ్రీ వి. కె. నాయక్; కార్యదర్శి: శ్రీ ఎం.రంగస్వామిరాయణ ఎం.ఎల్.సి; కోశాధికారి: హైదరాబాదు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. మాణిక్ రావు మేయర్ శ్రీ సుతి కుముదినీదేవి మున్నగు వారితో 14 మంది సభ్యులు కూడాఉన్నారు.

నేటి సమావేశానికి కార్మికమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవాలు మే 19న జరుగుతాయి. వారే వెనుకబడిన తరగతుల సమావేశాలు సాయంత్రం ఉత్సవం కూడా జరుగుతుంది.

## ఉపఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

### జగిత్యాలకు శ్రీ డి. హనుమంతరావు ఐద్వేలుకు శ్రీ రత్నసభాపతి

హైదరాబాద్, మార్చి 15

కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గము ఉపఎన్నికకై శ్రీ డి. హనుమంతరావును, కడపజిల్లా ఐద్వేలు నియోజకవర్గము ఉపఎన్నికకై శ్రీ వి. రత్నసభాపతిని కాంగ్రెసు అభ్యర్థులుగా ప్రదేశ్ ఎన్నికల సంఘము నేడు నిర్ణయించింది.

ప్రదేశ్ ఎన్నికల సంఘము నేడు ముఖ్యమంత్రి ఇంటలో సమావేశము జరిపింది. శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు తప్ప మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.

శ్రీ డి. హనుమంతరావు, శ్రీ రత్నసభాపతి ఇరువురూ 1962 ఎన్నికలలో ఓడిపోయినవారే. గత ఎన్నికలలో శ్రీరత్నసభాపతిని ఓడించి గెలిచిన స్వతంత్రపార్టీ అభ్యర్థి - ఇటీవల మరణించాడు- తరువు ప్రత్యర్థి కావున అతనిపై ఎన్నికల పిటిషన్ పెట్టుకొని శ్రీ డి. హనుమంతరావు గెలిచారు. దీనితో రెండు ఉప ఎన్నికలు అవసరమయ్యాయి. ఏప్రిల్ 21 న యీ ఉప ఎన్నికలు జరుగుతాయి.

గత జనరల్ ఎన్నికలలో అధికార అభ్యర్థులకు వ్యతిరేకముగా పరిచేసినందుకుగాను మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన శ్రీ ఎం. గుండప్పను కాంగ్రెసుమండి బహిష్కరిస్తూ పి-సి-సి- అధ్యక్షుడు నిర్ణయించారు కూడా. అలాగే తణుకు నియోజకవర్గములో అధికార అభ్యర్థిపై పెట్టబడిన ఎన్నికల పిటిషన్‌లో వ్యతిరేక వర్గము వారి పాక్షికగా ట్రిబ్యునల్ ముందు హాజరైనందుకు తణుకు మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లోట సుబ్బారావును పి-సి-సి- అధ్యక్షుడు సస్పెండు చేశారుకూడా. కాంగ్రెసు నుండి ఎందుకు బహిష్కరించారో సంజాయిషీ ఇచ్చుకోవలసిందిగాకూడా నోటీసు ఇవ్వబడింది.

## మంత్రి శ్రీ ఎ. సి. ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, మార్చి 15

రాష్ట్ర ఇరిగేషను విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ-సి- సుబ్బారెడ్డి ఒకటి రెండు రోజులలో ఢిల్లీకి వెళ్ళనున్నారు-

## లక్ష్యాన్ని మించుతున్న బొగ్గుఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 15

1962-63 సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తికి పెట్టుకున్న లక్ష్యాన్ని దేశం అధిగమిస్తున్నదనీ, లక్ష్యంన్న 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ఉత్పత్తి కావచ్చునని తెలుస్తోంది. ఈ మార్చి నెలాఖరుకు మొత్తం ఆరుకోట్ల నాలై లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది. 1962-63 సంవత్సరానికి పెట్టుకున్న లక్ష్యం ఆరు కోట్ల 20 లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు.

ఏప్రిల్ 1962 మొదలు జనవరి 1963 వరకూ అయిదుకోట్ల 28 లక్షల మెట్రిక్ టన్నులు బొగ్గు తీశారు. అంతకుముందు సరిగత సంవత్సరంలో సరిగ్గా ఇదే మాసాలమధ్య తీసిన బొగ్గు 4 కోట్ల 52 లక్షల మెట్రిక్ టన్నులు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో సాలుకి 9 కోట్ల 85 న్నర లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు తియ్యాలని లక్ష్యం పెట్టుకున్నారు.

దేశంలో బొగ్గువాడకందార్ల అవసరాలు పూర్తిగా తీర్చగలనీ, బొగ్గు నిలవ చాలినంత ఉన్నదనీ కూడా తెలిసింది.

గుండెపోటు వచ్చినవారికి రక్షపు పోటుతో బాధపడుతున్నవారికి అత్యధిక స్థాయిలో ప్రాణవాయువును ఎక్కించి చికిత్సచేసే పెక్ స్పెక్స్‌డం పరికరము. ఈ విధానము ద్వారా మామూలుగా పీల్చే ప్రాణవాయువుకన్న 16 రెట్లు ఎక్కువ ప్రాణవాయువు శరీరములోకి పోతుంది.

## భారతదేశం కేవలం హిందూ రాజ్యం కానేరదు

### అన్ని వర్గాలు మత విశ్వాసాలుకలవారికి ఇది నిలయమని ప్రధాని ప్రకటన

రాయ్‌పూర్, మార్చి 15

భారతదేశము ఎన్నటికీ పూర్తిగా హిందువులరాజ్యం కాజాలదని ప్రధాని నెహ్రూ ఇక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్ నాయకులు తమదేశాన్ని ముస్లిం మతరాజ్యంగా చేయదలచి వల్లకొంతమంది భారతదేశాన్ని హిందూరాజ్యంగా చేయదలుస్తున్నారని ఇక్కడ గత రాత్రి పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ తెలిపారు.

భారతదేశం అన్నివర్గాలు మతాలవారికి సమాన అవకాశాలు ప్రతిపత్తి గల దేశముగా ఉండగలదని గడచిన నెయ్యిసంవత్సరాలలో ఈ దేశాన్ని పాలించినవారిలో ఏ వక్కరుగూడా దీనిని హిందూరాజ్యంగా చేయలేకపోయారని భారతదేశం అన్నిమతాలు విశ్వాసాలకు నిలయముగాఉంటూ వచ్చిందని ప్రధాని అన్నారు.

భారతదేశం కేవలం హిందూజాతిగా భావించడం పొరపాటు జరగలదన్నారువీరు.

ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:-

"నైనానుండి ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఈ సందర్భంలో దేశమంతా ఐక్యతను కనబరచింది. ప్రజలలో కాన్పించిన ఈ ఐక్యత నంతోషాన్ని కల్గించింది. సమష్టి శత్రువును ఎదుర్కొనడానికి విభేదాలనుమాని ఐక్యముగా వ్యవహరించడం మంచి లక్షణమే. దురాక్రమణనుండి మాతృదేశాన్ని రక్షించుకోవడానికి మతశక్తి యుక్తులన్నింటిని సంఘటితం చేసుకోవలసి. భారతదేశం ఏదైనా సైనిక కూటమిలో చేరిన ఇతరులు ఒత్తిడికి లోనుకావలసిరాగలదు. అందువల్ల మనం ఏ సైనికకూటమిలోను చేరలేదు. మనతటస్థవిధానం ఉత్తమమైనదికావుననే మనకు అన్నిరాజ్యాలనుండి సహాయం లభిస్తున్నది."

నగరంలోని ఫ్రీవర్క్స్ రచయితల సమావేశము 17వ తేదీ ఆదివారం ఉదయము 10 గంటలకు శ్రీ ఆరిపిరాల విశ్వం ఇంట్లో (8-4 484, నారాయణగూడ హైదరాబాదులో), జరుగుతుంది.

## కొలంబో ప్రతిపాదనల వివరణల్లోనే చాలా వ్యత్యాసంఉంది: చెన్ యీ

పెకింగ్, మార్చి 15

ఇండియా-చైనాసరిహద్దు వివాదం విషయం కొలంబో పతిపాదలకు పెకింగులో అందజేసిన వివరణ, ఢిల్లీలో అందజేసిన వివరణలమధ్య చాలా తేడా ఉన్నట్లు చైనావిదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ అన్నారు.

ఒక స్విడిష్ రేడియో విలేఖరితో ఇంటర్వ్యూ సందర్భముగా మార్షల్ చెన్ యీ వెల్లడించిన యీ అభిప్రాయము నిన్ననే ప్రకటించబడింది. కొలంబో ప్రతిపాదనలను గురించి చైనా అధికారపూర్వకమైన ఇదమిత్థ ధోరణిని తెలపెట్టడము యిదేతొలిసారి.

సరిహద్దు వివాదముపై ఇండియా-చైనాల మధ్య వేరుగా పత్రాలు ప్రారంభము కావడానికిగాను చైనా కూడా కొలంబో ప్రతిపాదనల్ని మొత్తంగా ఆమోదించాలన్న భారత ప్రభుత్వ ధోరణికి కొలంబోసమావేశ రాజ్యాలు అంగీకరించలేదని కూడా చైనా విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. ఈ విషయముకూడా ఇంతవరకూ సింహళ ప్రధాని శ్రీమతి బండారు నాయకే గాని ఇతర కొలంబో సమావేశ రాజ్యాల ప్రతినిధులుగాని వెల్లడించనేలేదు.

కొలంబో ప్రతిపాదనల్లో వ్యాఖ్యానాలు: హేతువులునిలువని విషయాలూ ఉన్నందుననే చైనా వాటిని మొత్తముగా ఆమోదించజాలక పోయిందని మార్షల్ చెన్ యీ అన్నారు కూడా. కొన్ని విషయాల్లో ఆ ప్రతిపాదనలు చాలా నిరమకంగా ఉన్నాయటకూడా

గతవారము నుండి రకరకాల అంశాలపై చైనా ప్రభుత్వము భారత ప్రభుత్వానికి అభివేదన పత్రాలు పంపడము అధికమైనట్లు కూడా పరిశీలకులు గమనించారు- ఆ అభివేదన పత్రాలేవీకూడా ప్రకటితము కాలేదు.

## కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ

### దేశరక్షణ కృషి విధానాలపై రాజ్య సభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15

నేటి దేశ రక్షణ అవసరాలకు అనుకూలముగా కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ వ్యవహారాలలో చేసిన మార్పులను, కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి రాజ్యసభలో నిన్న వివరించారు. సైనికులకు స్వెట్టర్లు, మొదలైనవి తయారు చెయ్యడానికి రిజిస్టరయిన స్వచ్ఛంద సంఘాలకూ సంస్థలకూ, ప్రముఖవ్యక్తులకూ, కొన్నధరకే డబ్బు ఇవ్వడం కోసం, రెండుకోటల రూపాయల నిధి ఒకటి ఏర్పాటుచేశారు.

స్త్రీలు అక్షరాలు నర్సింగ్ శిక్షణ పొందడానికి కావలసిన చదువు నేర్పడంకోసం, స్త్రీల వయోజన విద్యా పథకాలను త్వరితంగా పూర్తిచేసే కార్యక్రమం ఒకటి అమలు జరుపుతున్నారు. రక్షణకృషికి అవసరమైన కొన్నికొన్ని వస్తువులు తయారు చెయ్యడానికీ, చనిపోయిన సైనికుల కుటుంబీలకు ఉపాధి కల్పించడానికీ, వస్త్రోత్పత్తి కేంద్రాలను నెలకొల్పారు.

102324

## బర్మాకు 1000 సోవియట్ ట్రాక్టర్లు

రంగూన్, మార్చి 15

బర్మా వ్యవసాయ కార్పొరేషన్‌కూ, సోవియట్ ట్రాక్టర్ ఎగుమతి సంస్థకూ మధ్యజరిగిన ఒప్పందాన్ననుసరించి సోవియట్ దేశం బర్మాకు వెయ్యిట్రాక్టర్లను సప్లయి చేస్తుంది- ఇదే ఒడంబడిక ననుసరించి సోవియటు దేశం బర్మాకు మిషీన్ టాక్టరు స్పేర్‌లకు యాంత్రికసామగ్రిని కూడా సప్లయిచేస్తుంది.

బర్మాలో అంతటా మిషీన్ ట్రాక్టరు స్పేర్‌లు చెలకొల్పబడతాయి ప్రభుత్వ యాజమాన్యానవుంటే 30 స్టేషనులలో సోవియటు ట్రాక్టర్లు పనిచేస్తాయి. దేశములో సహకార షేత్రాలు నెలకొల్పడము ఆరంభమైంది. వాటికి కూడా ప్రభుత్వం ట్రాక్టర్లను సప్లయి చేస్తుంది. కర్రయి నేటు యాజమాన్యములో ఒక ట్రాక్టరయినా ఉండదు, అని బర్మా వ్యవసాయ ఉపమంత్రి టన్‌సోటాన్ విలేకరితో అన్నారు.

## సిరియా- ఈజిప్టు ఇరాక్‌ల ఫెడరల్ ప్రభుత్వం

ఏర్పాటుకు ఆలోచన

డెమాస్కస్, మార్చి 15

సిరియా ఈజిప్టు ఇరాక్‌ల మధ్య ఐక్యతను సాధించుటకయి ప్రాథమికాయాన్ని కనుగొనే నిమిత్తం రెఫరెండం జరుగగలదని గతరాత్రి సిరియా మాతవ ప్రభుత్వం ప్రకటించింది.

సిరియా ప్రభుత్వ ప్రతినిధి వర్గము ఒకటి కైరోకు వెళ్ళింది. అక్కడ ఇరాక్ మరియు ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రతినిధివర్గాలతో చర్చించి సమన్వయ కమిటీని ఒకటి ఏర్పాటు చేయగలదు- ఈకమిటి మూడురాజ్యాల ఫెడరేషన్ ఏర్పాటుకు మార్గాల అన్వేషిస్తుంది.

## బ్రిటన్‌తో సోమాలి దౌత్యసంబంధాలు

తెగదెంపులు చేసుకొన నిర్ణయం

మొగాడిషు, మార్చి 15

బ్రిటన్‌తో దౌత్యసంబంధాల తెగదెంపులు చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సోమాలి పార్లమెంటు గతరాత్రి ఆమోదించింది- ఈ నిర్ణయానికి అనుకూలముగా 74 వ్రతికి మూలముగా 14 ఓట్లు వచ్చాయి.

కెన్యా ఉత్తర పరిహద్దు జిల్లాపై బ్రిటన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల సోమాలి ప్రభుత్వము బ్రిటన్‌తో దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకుంటున్నది.

## డక్కాకు భుట్టో ప్రతినిధివర్గ ప్రయాణం

కలకత్తా, మార్చి 15

కాశ్మీర్ తదితర అంశాలపై సంప్రదింపులు జరుపడానికి ఇక్కడికివచ్చిన పాకిస్తాన్ ప్రతినిధివర్గం నేటి ఉదయం డక్కాకు వెళ్ళిపోయింది.

భుట్టో గత రాత్రి సర్దార్ స్వర్ణ సింగ్‌తో కలసినప్పుడు కరాచిలో తిరిగి జరుపనున్న సమావేశం గూర్చి చర్చించారు.

## ఆఫ్రికాలోని వలస వ్యతిరేక ఉద్యమాలు

బొగాడోగు, మార్చి 15

అంగోలా మోజంబిక్ పోర్చుగీస్ గినియా కేప్ వర్డు దీవులలో వలస వ్యతిరేక ఉద్యమాలకు తోడ్పడ 18 రాజ్యాల ఆఫ్రికులుగానే యూనియన్ నిర్ణయించినది. నిన్నటితో ఈ 18 రాజ్యాల సమావేశం ముగిసింది.

## క్షుద్బాధా నివారణ ఉద్యమం

మార్చి 21న ప్రత్యేక తపాలా బిళ్ళల జారీ

న్యూఢిల్లీ, మార్చి 15

ప్రపంచాహార సంస్థ పక్ష్యాత్వంగల దేశాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న "క్షుద్బాధా నివారణ" ఉద్యమం సందర్భంగా 16 నయాపైసల ప్రత్యేక తపాలబిళ్లను 1968 మార్చి 21వ తేదీన జారీ చేయనున్నారు. ప్రపంచ ఆహారసంస్థలో పక్ష్యత్వంగల దేశాలతో పాటు మరో అరవై ప్రత్యేక తపాలబిళ్లలను జారీ చేయగలవు.

ఆ ప్రత్యేక తపాలబిళ్లలు, తొలి నాటి కవర్లు భారత దేశంలో న్యూఢిల్లీ, హైదరాబాదు, కర్నూలు, మద్రాసులతోసహా 27 నగరాలలోని తపాలబిళ్ల అమ్మకాలయాలలో విక్రయించ బడుతాయి. తొలినాటి కవరుఖరీదు 5 నయాపైసలు.

ఇందునిమిత్తం 40 లక్షల ప్రత్యేక తపాలబిళ్లలు ముద్రించబడ్డాయి. ఈ రకం 1లక్ష తపాలబిళ్లలను భారత ప్రభుత్వం ప్రపంచాహార సంస్థకు యిస్తవలసిన విరాళంక్రింద యిచ్చింది.

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ షష్ఠి రా 8-8 అనూరాధ పూర్తి ఉ వ 9-48 మొ: 11-30 వరకు (శాలివాహన శకము: 25-12-1894) 16-3-1968 శనివారము

"రథికునకుఁ గలమరికి
సారథియుఁ గర్ణధారుఁ డును బోలె
నాత్మకుఁ దాను నుపధ
వర్తనైకవిధాయి
గావలయు యోగ
ధారణా నిశ్చలుండగు
ధీరుఁ డధిప."

—భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

16 మార్చి 1968

శని వారము


## కమ్యూనిస్టు చైనా ప్రమాదము

—(o)—

సరిహద్దులలో శాశ్వాలిక ముగ యుద్ధవిరమణ జరిగినది గనుక కమ్యూనిస్టు చైనా ప్రమాదము పూర్తిగా తొలగిపోయినదని భావించరాదు. కమ్యూనిస్టు చైనా విశ్వాసఘాతుక చర్యలు, ప్రమాదము ప్రస్తుతము ప్రారంభదశ యందున్నవి; ముందు ముందు పరిస్థితి యింకను విషమించెడి సూచనలు పొడగట్టు చున్నవి. కమ్యూనిస్టు చైనా ప్రమాదము మనదేశానికి శాశ్వతమైన దుఃఖ వేయికోరల విషసర్పము ప్రక్కన మనదేశము జీవనమును గడపవలసి యున్నది. చైనా కమ్యూనిస్టు విశాచాల బుద్ధి దినదినము వెర్రితలలు వేయుచున్నది. గాని చక్కబడుట లేదు. అందువలన యేక్షణములో చైనను తిరిగి చైనా కమ్యూనిస్టు రక్కసులు మన సరిహద్దులలోనికి చొచ్చుకొని వచ్చి యుద్ధజ్వాలలను రేపెడి ప్రమాదము లేకపోలేదు. ఇదే విషయాన్ని మన ప్రియతమ నాయకుడు ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ యిటీవల నొక్కి చెప్పుచున్నారు. గడచిన పది పదిహేనురోజుల కాలములో భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ పంజాబ్‌లో, బీహారులో, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో లక్షలాది ప్రజలు హాజరయిన బహిరంగ సభల యందు ఉపన్యసించినారు; ప్రతి ఉపన్యాసములోను శ్రీ నెహ్రూ చైనా ప్రమాదాన్ని గురించి హెచ్చరించినారు.

చైనా కమ్యూనిస్టు యుద్ధోన్మాదులు తిరిగి మన సరిహద్దులమీద దాడిచేసే ప్రమాదమున్నది గనుక ప్రజలు ప్రమత్తతతో మెలగరాదనియు అనవరతము ప్రజలు జాగరూకులై ఉండవలెననియు, అలసత్వము పనికిరాదనియు శ్రీ జవహర్లాల్ ఉద్బోధించినారు. కమ్యూనిస్టు చైనా ప్రకూర 'కార్మిక' నీయంతలు యిటీవల ఉద్ధృతపరచిన ఫాసిస్టు ప్రచారకాండలోను, భారత ప్రభుత్వాని కి చీటికి మాటికి పంపుతున్న దౌత్య పత్రాలలోను మితిమీరిన ఆటవిక మనస్తత్వము, ముతక అనాగరికత్వము, అసభ్యత, అహంకారము లుక లుక లాడుచున్నవని శ్రీ నెహ్రూ వెల్లడించినారు. కేవలము ఆసియా, ఆఫ్రికా దేశాలలో తమకు శాంతి వాంఛగలదని నటించుటకొరకు కమ్యూనిస్టు చైనా దురహంకారులు మొదట కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను సూత్రప్రాయముగా అంగీకరించినట్లు బూకరించుట జరిగినది; కాని కొలంబో రాజ్యాల ప్రతిపాదనల ప్రాతిపదికమీద చర్చలు కొనసాగించవలసిన సమయము వచ్చునరికి చైనా నియంతలకు పచ్చివెలగకాయ గొంతులో పడినట్లయినది. సిగ్గువిడిచి చైనా కమ్యూనిస్టు దుష్ట పరిపాలకులు యిప్పుడు కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను పూర్తిగా తిరస్కరించి వేసినారు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వమునకు సిగ్గు యెన్నడునులేదు; చైనా కమ్యూనిస్టు చరిత్ర సమస్తము యుద్ధోన్మాదముతో, అంతర్జాతీయ ఇందిపోటు దొంగతనములతో, నేరాలతో నిండి యున్నది.

అందువలన శ్రీ నెహ్రూ ఉద్బోధించినట్లు మన దేశరక్షణ కృషిని నిరంతరముకొనసాగించవలసియున్నది. ఇది కంకణ విసర్జనకు కాలము కాదు; ఇక విశ్రాంతిలేదు. రక్షణ కృషిలో ముఖ్యమైన అంశము దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠము చేయుటయని శ్రీ జవహర్లాల్ ఉద్ఘాటించియున్నారు. పరిశ్రమలలో, వ్యవసాయములో సైన్స్ టెక్నాలజీలను బహుళముగా వినియోగించు కొనవలెనని, దేశములో శాస్త్రీయ వాతావరణాన్ని నెలకొల్పవలెనని శ్రీ నెహ్రూ అభిప్రాయము. ఇది మిక్కిలి సమంజసమైన అభిప్రాయము. శ్రీ నెహ్రూ చెప్పినట్లు వ్యవసాయరంగములో ఉత్పత్తిని అధికము చేయవలెనన్నచో అధునాతన, శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయము చేయకతప్పదు; పాత పనిముట్లను అగ్నికి ఆహుతి చేయవలసినదని శ్రీ నెహ్రూ చెప్పినమాటలలో గూఢమైన సత్యమున్నది. పరిశ్రమలు, వ్యవసాయము తదితర రంగాలయందు స్వయం సమృద్ధిని సాధించుకొన గలిగినచో రక్షణ బలము గూడ పెంపొందగలదు. ఆర్థికముగా బలహీనమైన దేశము శత్రువును సమర్థతతో యెదుర్కొన జాలదను విషయమును ప్రజలు గమనించవలసియున్నది.

## మార్చి 20న రాజ్యసభ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 15

మార్చి 19 వ తేదీకి మారుగా మార్చి 20 వ తేదీన రాజ్యసభ సమావేశం వాయిదాపడుతుంది.

లోకసభగూడా అయనారాయణీ వ్యాస్, రెడెలాల్ గుప్త మృతికి ఒక నిముషం సంతాపాన్ని పాటించింది.

## ఇండియా-పాకిస్తాన్‌ల మంత్రుల స్థాయి సమావేశం

సరిహద్దు వివాదాంశాల చర్చించుకోవడానికి అంగీకారం

కలకత్తా, మార్చి 15

మంత్రుల స్థాయి సమావేశములో సరిహద్దు వివాదాంశాల ఇండియా - పాకిస్తాన్‌లు చర్చించుకోవడానికి అంగీకరించడం సంతృప్తికరమైన విషయమని కేంద్ర రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ తెలిపారు.

సరిహద్దు వివాదాలు యేమైనా ఉంటే ఈ రెండు దేశాలు పరిష్కరించుకోవడం పరస్పరం లాభకారి కాగలదన్నారు వీరు. అప్పుడు త్రిపురాల్లో అక్రమంగా పాకిస్తానీయులు ప్రవేశించే అంశాన్ని గూడ మంత్రుల స్థాయి సమావేశంలో చర్చించుటకు అంగీకారం కుదిరింది.

లండన్‌లోని ఐరన్ అండ్ స్టీల్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు మారిస్ ఫియెన్స్ ఇటీవల ఢిల్లీలోని నేషనల్ ఫిజికల్ లేబరేటరీలో జరిగిన సమావేశంలో ప్రసంగించినప్పటిదృశ్యం. సాంస్కృతిక వ్యవహారాలమంత్రి హుమాయూన్ కబీర్ సమావేశాన్ని ప్రారంభించారు. భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా హాజరైనారు.

# చైనావారు బలవంతంగా సైన్యములో చేర్చిన టిబెట్టుయువతులు

"ఆధునిక దేవదాసీలుగా" వారివినియోగం

బలవంతంగా వర్తులుగా చేర్చుకొని, నేపాలో తమపైనికమూకలతో కలిసి పనిచేయనిగాను చైనావారు పంపిన అమాయకులైన టిబెట్ మహిళలు తమ టిబెట్ దేశస్థులకు తమదేశంలో చైనావారి పరిపాలన అంటే విసుగెత్తిపోయిరదని మోంపా అదిపానస్త్రీలతో చెప్పినట్లు తేజపూర్ మంచి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వార్తాసంస్థ పంపినవార్తనుబట్టి తెలుస్తున్నది.

చైనావారు "తమ మతం, తమ పూర్వసంస్కృతి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు" పూర్తిగా ధ్వంసంచేశారని ఈ టిబెటన్ మహిళలుచెప్పుకొన్నారు. ఇటీవల నేపాలో మోంపాలిగ్రామాలలో పర్యటన జరిపిన తేజపూర్ మహిళాసమితి కార్యదర్శి శ్రీమతి మీనా అగర్వాలా ఈ విషయాలు ఏ.టి.ఐ విలేఖరికి తెలియచేస్తూ చైనావారు బలవంతంగా సైన్యంలో చేర్చుకొన్న టిబెట్ దేశపు అడపిల్లలు చైనాదురాక్రమణ జరుగుతున్న సమయంలో చైనా సైనికులతో పాటు నేపాలు, లడఖ్‌లకు సర్వులుగా పంపబడినారని మోంపాస్త్రీలు తనతో చెప్పారనికూడా అన్నారు.

అటుతర్వాత ఈ ప్రాంతాలను చైనావారు ఆక్రమించుకొని ఉన్నకాలంలో ఈ టిబెటన్ యువతులను నేపా అదివాసులను వశపరచుకోడానికి ఆధునిక "దేవదాసీలు"గానిని యోగించడం జరిగింది- చైనా సైన్యంలో తమ దుర్భర జీవితాలను వివరిస్తూ ఈ టిబెట్టు యువతులు తమ విషాధ గాథలు మోంపా మహిళల ముందు వెళ్ళబోసుకొన్నారని కూడా శ్రీమతి అగర్వాల అన్నారు. తాను వెళ్ళిన ప్రతి ప్రాంతంలోనూ గ్రామస్తులు ఎంతో మర్యాదా, ఆదరాలతో స్వాగతం చెప్పారని, మోంపాలలో కలిసిమెలసి ఒకరితో ఒకరు సహకరించేస్వభావరీతిన్నదని, ముఖ్యంగా స్త్రీలు తమ గ్రామాలలో పాంథిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఉత్సాహపడుతున్నారని శ్రీమతి అగర్వాలా అన్నారు.

### నేపాపోరాటంలో భారత సైనికుల ధైర్యసాహసాలు

నేపాలో జరిగిన పోరాటంలో భారతసైనికులు చావుకు తెగించి అసమానధైర్య సాహసాలు ప్రదర్శించిన సందర్భాలు ఇరువైపు అనేకం వినవస్తున్నాయి.

చైనాసైనికులు చైనావారు ఏకపక్షంగా విరమణను ఉల్లంఘించిన సమయంలో రాజపూత్ రెజిమెంటుకు చెందిన లెఫ్టినెంటు రవీందర్ సింగ్ ధైర్యంగా ఎలా ఎదురుదాడి నిర్వహించిదీ ఇప్పుడు తెలుస్తున్నది.

లెఫ్టినెంటు సింగ్ ఒక ప్లేటూన్‌తో శత్రువులను ఛిన్నభిన్నంచేసి, అతర్వాత వారిపై చేతిబాంబులు విసిరాడని హిందుస్తాన్ టైమ్సు పత్రిక ఒక వార్త ప్రచురించింది. అటుతరువాత ఈ యువసైనిక అధికారు మొలకత్తి ఝుళిపించి తనచుట్టూమూగి జాపోజాపి పోరాటానికి సిద్ధపడిన శత్రువులతో వీరోచితంగా పోరాడి అయిదుగురు చైనీయులను వధించాడు- అతని ధాటికి నిలువలేక శత్రువులు వెనుకంజ వేశారు.

ఇదే పోరాటంలో అతనికి సమీపంలో శత్రువులతో తలపడిన లెఫ్టినెంట్ కర్నల్ వి. అవస్తి తన రివాల్వర్ గుండ్లు అయిపోయాక స్టెన్ గన్‌వుచ్చుకొని వీరోచితంగా పోరాడాడు-

నవంబరు 18వ తేదీన సేలాకనుమ వద్దగల ప్రధాన భారత సైనికదళాలపై చైనావారు బ్రిగ్మాండ్ మైన దాడిజరిపినప్పుడు సెకండ్ లెఫ్టినెంట్ సురీందర్ దగూర్ ఒక తేలికరకం మరతుపాకి పుచ్చుకొని వరసపెట్టి శత్రువులపైకి కాలుస్తూ, తానటు కాలుస్తూ ఉరిడగా వెనకనుంచి తప్పించుకొని ఉపసంహరించుకోవలసిందని తనసైనికులను కోరాడు.

శత్రువులసంఖ్య అత్యధికంగా ఉన్నప్పటికి ఆయన ఒంటరిగా పోరాడుతూ అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించి దురాక్రమణదారులు ముందుకురాకుండా నిలువరించ గలిగాడు.

సెకండ్ లెఫ్టినెంట్ సురీందర్ తన వ్యక్తిగత క్షేమంకంటే తన మనుష్యులు సురక్షితంగా ఉపసంహరించుకోవడమే ప్రధానమని సేలాకనుమ వద్ద యుద్ధరంగంలో ముందుండి చివరంటా పోరాడుతూనే ఉన్నాడు.

భారతీయ జనసంఘ అర్గనైజర్ అనంతపురం పర్యటన

అనంతపూర్, మార్చి 15

భారతీయ జనసంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి. ఎం. శాకురీ ఈ నెల 23,24 తేదీలలో అనంతపూర్‌కు రాగలరు. వీరు ఇచ్చట బహిరంగ సభలలో ప్రసంగిస్తారు. గుంతకల్ పెనుగొండలకువెళ్ళి కార్యకర్తల రాష్ట్రీలలో ప్రసంగిస్తారు.

# సవ్యంగా నదీజలాల వివాదం

రాష్ట్రముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాదు, మార్చి 15

నదీజలాల వివాదాన్ని ఢిల్లీలోని నిపుణులు నాయకులు సవ్యమైన పద్ధతిలో పరిష్కరించగలరన్నఆశాభావాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాచీన లేఖలో మనరాష్ట్రములో సాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మన రాష్ట్ర అవసరాలు వివరించారు. నదీ జలాల వివాదం తిరిగి తలఎత్తిందని తాని ప్రస్తుత సమయం రాష్ట్రాలుపరస్పరం కొట్లాడుకోవలసినది కాదని సూచించారు.

భారత ప్రభుత్వానికి మనకనీస అవసరాలేమిటో వివరించాము. కేంద్రప్రభుత్వమే ఏ నిర్ణయమైన శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని అవశ్యం చేయగలదు. ఈరెండు ప్రాజెక్టులు మనకు చాలా అవసరం; ఇవిమన కనీస డిమాండ్లు అని ముఖ్యమంత్రి తమలేఖలో విశదపరిచారు.

## మేనేజింగు ఏజంట్ల విధానం

న్యూఢిల్లీ, మార్చి 15

మేనేజింగ్ ఏజెంట్ల విధానాన్ని రద్దుచేసే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వము ముందుపడి లేదని పరిశ్రమల మంత్రి ఎన్. కానుంగో నేడు లోక సభలో తెలిపారు.

1932 మార్చి 31 వ తేదీతో అంతమైన సంవత్సరంలో అను కేసులలో మేనేజింగు ఏజంట్లు కొనసాగింపునకు అనుమతించ బడిందని 5 కేసులలో నిరాకరించబడిందని వీరు శ్రీ జాజి వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

# ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం

వచ్చేనెల కేంద్ర రైల్వేలమంత్రితో సంప్రదించనున్నటుల శ్రీ అహ్మదలీఖాన్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 15

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పరచే విషయమయి వచ్చేనెల తాము ఢిల్లీలో కేంద్ర రైల్వేలమంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌తో చర్చిస్తామని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనికేషన్లు మరియు బిల్డింగుల మంత్రి మీర్ అహ్మదలీఖాన్ నేడు శాసనసభలో తెలిపారు.

రు. 14.64 కోట్ల తమ శాఖపద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వీరు ఇప్పుడు మనరాష్ట్రం మూడురైల్వే మండలాల క్రింద ఉన్నదని వివిధ కార్యాలయాలు మద్రాస్ బొంబాయి కలకత్తాలలో ఉన్నాయని అన్నారు- మనరాష్ట్రంలో వాణిజ్య వ్యాపారాలు అభివృద్ధి చెందాలంటే రాకపోకల సౌకర్యాలు కేంద్రీకరించాలి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గూడా ఇదిచాలా అవసరం అని వీరు వివరించారు.

ప్రత్యేక రైల్వే మండలాన్ని యేర్పాటుచేసే విషయమై రైల్వే మంత్రి పరిశీలిస్తామన్నారని శాసన మనరాష్ట్రానికయి మధ్య తూర్పు మండలం యేర్పాటు కాగలదని ఆశిస్తున్నామన్నారు.

మనరాష్ట్రములో రోడ్లు రాకపోకల సౌకర్యాలు తగినంతగా అభివృద్ధి పరచబడలేదని ఈ శాఖ రు. 20 కోట్ల అడుగగా రు- 6 కోట్లుమాత్రమే అలాట్ చేయబడినవని ట్రాఫిక్ అధికంగా ఉన్నందున రోడ్ల మరమ్మతు యెక్కువగా అవసర మవుతున్నదని అహ్మదలీఖాన్ తెలిపారు.

మూడు కోస్తా జిల్లాలలో కొత్త రోడ్లు వేయడానికి ప్రభుత్వం రు. 75 లక్షల ఖర్చుచేస్తున్నది. రానున్న సంవత్సరంలో పాఠశాలలు మరియు ఆస్పత్రుల భవనాలు చాలా నిర్మించబడవలసి ఉన్నాయి- నల్లగొండలో పందపడకల ఆస్పత్రిని త్వరలో నిర్మాణానికి ధనం కేటాయించ బడినది.

## యుద్ధకాలపు బ్రిటన్‌లో వలె పనిచేయాలి

ప్రజలకు శ్రీమతి ఇందిరాగాంధి సలహా

బొంబాయి, మార్చి 15

కేంద్రపారదర్శకకమిటి చైర్‌పర్సన్ శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడమాట్లాడుతూ భారత ప్రజలు యుద్ధకాలపు బ్రిటన్‌ను ఉదాహరణగా తీసుకొని ప్రస్తుతఅత్యవసర కాలంలో తమనివివిధ రంగాలలో పటిష్ఠం చేసుకోవాలని కోరారు.

శ్రీమతి గాంధి ఇచ్చట మహిళా సమితి మరియు బొంబాయినగర రక్షణ కమిటీలసమావేశంలో ప్రసంగిస్తూ పైవిధంగా తెలిపారు. యుద్ధకాలములో గూడా ఆరోగ్య విద్యారంగాలలో బ్రిటన్ చాలా అభివృద్ధిని కాంచినదని అన్నారు.

## దేశాభ్యున్నతి కొరకు కృషిచేయండి

తురకపల్లిసభలో శ్రీ టి. హయగ్రీవాచారి ఉద్బోధ

భువనగిరి, మార్చి 15

తుర్కపల్లిగ్రామంలో తెలంగాణా ప్రాంతీయఅధ్యక్షులైన శ్రీ హయగ్రీవాచారిగారి అధ్యక్షతన యీ నెల 12వ తేదీ సాయంకాలం 5 గంటలకు యువజన కాంగ్రెస్ కమిటీ సమావేశము జరిగింది- ఈ సందర్భంలో శ్రీ గోనగోవర్ధనరెడ్డి (ప్రదేశ్ యువజనకాంగ్రెస్ కార్యదర్శి) తమ స్వాగతోపన్యాసంలో యువజనకాంగ్రెస్ కార్యక్రమములగురించి మాట్లాడారు.

శ్రీ గోనగోవర్ధనరెడ్డి ఉపాధ్యక్షులు తండ్రి యొక్క కర్తవ్యములను సమర్థవంతముగా పాటించిన రూపకముగా అనుభవముగల కాంగ్రెస్ నాయకులఅడుగుజాడలలో యువజన కాంగ్రెస్ నడుచుకోవలసి యున్నదని మాట్లాడారు.

శ్రీ హయగ్రీవాచారి యువకులనుద్దేశించి భారతదేశంయొక్క ఆర్థిక రాజకీయ పునరుద్ధరణ భాగము కేవలం యువకుల భుజస్కంధములపైనే ఆధారపడియున్నదని దానికి ప్రతి యువకుడు భాగస్వామి కావాలని ఉద్బోధించారు.

తదుపరి భువనగిరి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వి. జార్జింబోరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

పైనందేశము నమరించి యువజనకాంగ్రెస్ సభ్యులైన శ్రీయుతులు జనార్దన రెడ్డి, రఘురామరావు, భగవాన్ దాస్ (తుర్కపల్లి) బి.నార్సింహారెడ్డి, లొందుగుల ఆదియ్య, ఇబ్రాహింపురంగారు ప్రతినిర్మాణ కార్యక్రమములో మేము భాగస్వాములమైగ్రామ దారిద్ర్యాన్ని నిర్మూలించుటకు ప్రతినపూనిరి.

# అర్ధప్రపంచం ఆకలిబాధతో అలమటిస్తున్నది

ఆయుధాలపై వ్యయం తగ్గింపునకు ప్రపంచ రాజ్యాలకు విజ్ఞప్తి

రోమ్, మార్చి 15

ఆయుధాల ఉత్పత్తికై చేసే వ్యయాన్ని తగ్గించి ప్రపంచములో ఆకలితో అలమటించే ప్రజలకై వెచ్చించాలని ప్రపంచపు ముప్పది మంది ప్రఖ్యాత వ్యక్తులు పోప్ పాల్కు దేశాల ప్రభుత్వాలకువిజ్ఞప్తి చేశారు.ఈవిధంగా విజ్ఞప్తి చేసినవారిలో తొమ్మిది మంది నోబుల్ బహుమతిగ్రహీతలుకలరు.

అర్థికంగా అభివృద్ధి స్థితిలో ఉన్న పెట్టుబడిదారీ మరియు కమ్యూనిస్టు దేశాలు ఆకలిదారిద్ర్యానికి వ్యతిరేకముగా సాగించే ఉపోరాటంలోతోడ్పడాలని ఈ విజ్ఞప్తిలో కోరారు.

ప్రపంచంలోదాదాపునగంజాభాగానగా 8 వేల మిలియన్‌ల ప్రజలు ఆకలితో బాధపడుతున్నారన్న వాస్తవాన్ని గ్రహించాలని సమితిఆహార వ్యవసాయ సంస్థ గూడా ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది. గత సంవత్సరాల ప్రపంచ రాజ్యాలు 150 వేలమిలియన్ డాలరు ఆయుధాల ఉత్పత్తికై వివిధ రాజ్యాలు ఖర్చుచేశాయి.

## త్రిపురా-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు

పాకిస్తానీయులచే ఎల్లల కొలగింపునకు అభ్యర్థన

అగర్తలా, మార్చి 15

త్రిపురా - తూర్పు పాకిస్తాన్ సరిహద్దు ఎల్లలుగా పాతిన స్తంభాలను ఇతర గుర్తులను తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌దళంవారు తొలగించి పారవేసినందుకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి త్రిపురాప్రభుత్వం అభ్యర్థన తెలిపింది. త్రిపురా ప్రభుత్వపార్వే షెటిల్ మెంట్ పార్టీ సరిహద్దువెంట వెళ్లగా అకస్మాత్తుగాతూర్పుపాకిస్తాన్ రైఫిల్స్ వారు వీరిపైకి వచ్చారు. భారత సర్వే బృందం అక్కడి నుండి ఉపసంహరించుకున్నది.

## హైద్రాబాద్‌లో షేక్స్‌పియర్ జన్మదినం

హైద్రాబాద్, మార్చి 15

షేక్స్‌పియర్ అభిమానులుఇచ్చట అతని 399 వ జన్మదినోత్సవాన్ని జరుపుటకు నిర్ణయించారు. శ్రీమతి సరోజిని దేవి పుల్లారెడ్డి చైర్‌మెన్‌గా ఒక సెలబ్రేషన్ కమిటీ ఏర్పరచ బడింది. ఈ కమిటికి శ్రీ వి. వి. రమణారావు వైస్ చైర్‌మెన్ అత్మశాంత మోహన్ ప్రధాన కార్యదర్శి.



ఫిజీనరమండి మార్చినెలాఖరువరకూ ఫిజీదీవులు, న్యూజీలాండ్, ఆస్ట్రేలియాల్లో బ్రిటిష్ రాణి ఎలిజిబెత్ పర్యటిస్తున్నది. ఫిజీదీవుల్లో ఆమెకు అక్కడి సంప్రదాయం ప్రకారం "మౌన స్వాగతం" ఇవ్వబడిన దృశ్యం-

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

నేడే చూడండి
గృహస్థి (హిందీ)
జెమినీ పిక్చర్
ప్యాలెస్ హైదరాబాద్ అజంతా (సికింద్రాబాద్)
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
సికింద్రాబాద్ అజంతాటాకీసులో స్త్రీలకు ప్రత్యేక వసతి

## మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ జె. పి. ఎడ్డీ

న్యూఢిల్లీ, మార్చి 15

మద్రాస్ హైకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ జె. పి. ఎడ్డీ 25 సంవత్సరాల తరువాత కుటుంబ సమేతంగా ఇప్పుడు భారత దేశానికి వచ్చారు. మార్చి 6వ తేది సాయంకాలం సుప్రీమ్ కోర్టు భవనంలో రాష్ట్రపతి రాణి-వారి పాత్రలలో "వైవిధ్యం" గురించి ప్రసంగించారు. 9వ తేది ఢిల్లీ విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగంలో ప్రసంగించారు. 10 నుంచి 11 వరకూ మద్రాస్‌లో ఉన్నారు. 16 నుంచి 20 వరకూ బొంబాయిలో వుంటారు.

అఖిల ప్రజారోగ్యశాఖ సిబ్బంది సంఘ కార్యవర్గం

కర్నూలు, మార్చి 15

పాణ్యము పోలు సెంటర్ పోలు యిన్సు పెక్టర్ శ్రీయం. వి. సత్యనారాయణ మూర్తి అస్వస్థతవల ఈనెల 10వ గిద్దలూరులో జరిగిన అఖిల ప్రజారోగ్యశాఖ సిబ్బంది సంఘసమావేశములో సంఘ నూతన అధ్యక్షులుగా శ్రీ ఎస్. యం. అనదుల్లా యెన్నికైనారు. ఈ క్రిందివారు నూతన కార్యవర్గానికి యెన్నికైనారు ఉపాధ్యక్షులు శ్రీవి. కాయిరెడ్డి, కార్యదర్శి శ్రీవి. పుల్లారెడ్డి, కోశాధికారి శ్రీపి. రంగనాయకులు.

నేటి రాత్రి నేటి రాత్రి
"పవిత్ర ప్రేమ"
తా॥ సావిత్రి, వి. పద్మ, తెమిళిగణేశన్, శివాజీగణేశన్
కమల్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం!
సవినయ చిత్రా వారి:
సవతి కొడుకు
(తెలుగు)
దర్శకత్వం: వై. రంగారావు. సంగీతం: టి. వి. రాజు & ఎ పెచ్. సత్యం.
తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, పి. ఎస్. ఆర్. జానకి, గిరిజ, శాంతి, హేమలత, బేబి, బాలకృష్ణ, తంగర.
దిల్‌షాద్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30. గం.
3వ వారం: మార్కండేయ-వరంగల్.
—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

4వ సంయుక్త వారం!
ఇప్పుడు ఒకేరాయము వడుచున్నది:
దీపక్ మహల్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్.
నేడు, 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
హోమివాడియా సమర్పించు:
రిపోర్టర్ రాజు
వాడియా బ్రదర్స్ ప్రొడక్షన్:
తా: ఫిరోజ్‌ఖాన్ అండ్ చిత్రా, శివకళ, ఇందిర, మనోరమ, రత్నమాల, సులోచనచటర్జీ.
దర్శకత్వం: ద్వారక ఖోస్లా. సంగీతం: ఎస్. మహిందర్.
—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

20వ సంయుక్త వారం!
జయంతి పిక్చర్స్ వారి:
శ్రీకృష్ణార్జున యుద్ధము (తెలుగు)
ప్రభాత్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30
—విజయ విడుదల.

12వ సంయుక్త వారం!
జూపిటర్ పిక్చర్స్: వాల్మీకి (తెలుగు)
సాగర్ - హైదరాబాద్ సెలెక్టు - బొలారమ్
ఆటలు:- 3-00, 6-15, 9-30.
—యునైటెడ్ ఇండియా విడుదల.

# రక్షణ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం

## పారిశ్రామిక ఉత్పత్తులలో 8 శాతం పెంపుదల

న్యూఢిల్లీ, మార్చి 15

1962 జనవరి నుంచి సెప్టెంబరు వరకూ భారత దేశములో పారిశ్రామిక ఉత్పత్తులు అంతకు క్రితం సంవత్సరపు అదే కాలములోని ఉత్పత్తులకంటె 8 శాతం పెరిగినాయని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో వెల్లడిరచబడింది పారిశ్రామిక ఉత్పత్తులమీద 1966 లోని నివేదిక పరిశీలనాకాలములో 149.8 కు పెరిగింది

ఈ క్రింది వరుకుల ఉత్పత్తి పెరగడం వలన పారిశ్రామిక ఉత్పత్తుల సూచి పెరిగింది. జనపనార ఉత్పత్తులు ఉన్నివస్త్రాలు, ఉక్కు, అల్యూమినియమ్, యంత్రపరికరాలు, పనిముట్లు, రైల్వే వాగనులు, విద్యుచ్ఛక్తి మోటార్లు, విద్యుచ్ఛక్తి ట్రాన్స్ ఫార్మర్లు, కేబుళ్ళు, తీగలు, సోడాయాష్, విస్కాస్ స్పేపుల్ ఫైబర్, కాల్ షియం కార్బైడ్, కాస్టిక్-టి-యల్-టి ఇన్సులేటర్లు.

ఈ క్రింది పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యం పెంచబడింది. టైర్లు, ట్యూబ్‌లు, అల్యూమినియం, కాస్టిక్ సోడా, కేబుళ్లు తీగలు; అందువలన ఆ పరిశ్రమలలో ఉత్పత్తి పెరిగింది. ముడి జనపనార తగినంత లభ్యమయినందున జనపనారపరిశ్రమపూర్తిసామర్థ్యాన్ని వినియోగించి ఉత్పత్తిగావింపగించింది. నూలు నూలువస్త్రాలఉత్పత్తి క్రిందటి సంవత్సరమువలెనే ఉన్నది.

పరిశ్రమలకు లైసెన్సులు

తృతీయ పంచవర్షాల లక్ష్యాలను సాధించడానికి వీలుగా పరిశ్రమలఅభివృద్ధి క్రమబద్ధం చట్టము క్రింద లైసెన్సులు జారీచేయబడినాయి. సమీక్షా కాలములో 1068 లైసెన్సులుమంజూరయినాయి. క్రిందటి సంవత్సరం అదే కాలములో 1859 లైసెన్సులిచ్చారు. లైసెన్సులు మంజూరుఅయినపథకాలు త్వరగా అమలు జరగడానికి సత్వర చర్యలు తీసుకోబడినాయి. 211 పరిశ్రమల విషయంలో అదనపుఉత్పత్తికి యంత్రాల పరికరాల స్థాపనకు అంగీకరించవలసిన పందరాల్లో దరఖాస్తులు లైసెన్సింగ్ సంఘానికి పంపకుండానే తిరస్కరించబడినాయి.

రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యం

జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యంతప్పనిసరి అయింది. ఉక్కు, ఇంజనీరింగు, రసాయనిక వస్తువులు, ఉత్పత్తివిషయములో ఎక్కువ శ్రమ లేకుండా పెంపొందించ డానికి వీలయింది. రక్షణ కృషిలో ప్రత్యక్ష సంబంధంగల పరిశ్రమలకు ప్రాధాన్యంఇచ్చారు. ఫార్మల్ డిహైడ్, కారబులం, పోలిమిన్వర్ రెజినులు, ట్రాన్సిస్టర్లు, కాళ్ళతమయిన మాదంటురాళ్లు, మైక్రోస్కోపులు, లెన్సులు, పంచ్‌కార్డుపార్డర్లు ఉత్పత్తికొత్తగా లైసెన్సులు యిచ్చారు.

ఎలక్ట్రికల్, తేలికరకం యంత్రాల పరిశ్రమలు

ఎలక్ట్రికల్, తేలికరకంయంత్రాల పరిశ్రమల రంగములో ఎలక్ట్రిక్ దీపములు, ఎయిర్ కండిషనర్‌లు ఇంట్లో వాడుకొనేమిటుట్లు, బాల్ బేరింగులు, పైపులైటర్‌లు, కుట్టుమిషన్‌లువంటి వస్తువుల ఉత్పత్తిలో చెప్పుకోదగిన పెరుగుదల కన్పించిందని తనివేదికలో పేర్కొనబడింది. దేశంలో తయారయిన ట్రాన్సిస్టర్, రేడియోడ్రాయింగ్, పోలిస్టరు కెపాసిటార్లు, లౌడుస్పీకర్లవంటి విడి భాగాలను ఇంకా యెక్కువగా ఉపయోగిస్తూ రేడియో సెట్టులతయారి ఇతోధికం చేయబడింది.

విదేశీ మారకద్రవ్యం కొరత ఉన్నప్పటికి కూడా రసాయనాల పరిశ్రమలలో ఉత్పత్తిస్థాయి సంతృప్తికరముగా నిలిచిఉండడంజరిగింది. పరిశ్రమలలో ఉపయోగించే ప్రేలుడు పదార్థాల ఉత్పత్తి కూడా చెప్పుకోదగినంతగా పెరిగింది. స్ట్రెప్టామైసిన్ వంటి మందులు దేశములో మొట్ట మొదటి సారిగా తయారు చేయడము జరిగింది

చిన్నతరహా పరిశ్రమల శాఖాకు సంస్థలు ఇటీవలనిర్వహించినసర్వేలను బట్టి ఈరంగంలో ఉత్పత్తి చెప్పుకోదగినంతగా పెరగడమే కాకుండా అనేక సంస్థలయొక్క ఉత్పత్తి కార్యక్రమాలలో వైవిధ్యం కన్పించిందని తెలుస్తున్నది.

అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి శీఘ్రతరం కావడంతో భారీయంత్రాలకు గిరాకీ విపరీతముగా పెరిగింది. వీటిని దిగుమతి చేసుకోవడములోనుకు మిత్రదేశాల నుండి పెట్టుబడి పెట్టే అంతర్జాతీయ సంస్థల వద్దనుంచీ అందిన సహాయం ఎంతో ఉపకరించింది దేశంలో పారిశ్రామికవేత్తలు పారిశ్రామిక సంస్థలు విదేశాలలో తమ రంగానికి చెందిన పారిశ్రామికవేత్తలు పారిశ్రామికసంస్థలనుంచి తెప్పుకోగలగడం కూడా జరిగింది.

1962 జనవరినుంచి సెప్టెంబరు వరకు 146 విదేశ సహకార ఉప్పందాలను ప్రభుత్వం ఆమోదించడం జరిగినది.

అంతర్జాతీయ వాణిజ్యరంగములో ఎగుమతులు పెరగడంవేత వాణిజ్యపు లోటు 1961 జనవరి-నవంబరు మధ్య కాలములో రూ. 891 కోట్లు ఉంటే అది 1962 జనవరి-నవంబరు మధ్య కాలానికి రూ. 866 కోట్లకు తగ్గిందిదిగుమతులు తగ్గించడం, మరోవైపుకు ఎగుమతులు పెంపొందించడేయడానికి అనేక చర్యలు తీసుకోడంఫలితముగా ఇది సాధించ బడింది. ఎగుమతుల వ్యాపారానికి మరింత ప్రోత్సాహము కల్పించడానికి. అయా సమయాలలో అమలపరించదగు విధానాలకు సంబంధించి ప్రభుత్వానికి సలహాలివ్వడానికి గాను అంతర్జాతీయ వాణిజ్య శాఖ క్రింద ఎక్కువమంది అనధికార సభ్యులతో కూడిన ఒకవాణిజ్యలోక్దేర్పాటు చేయబడింది.

ఈ సమీక్షా కాలములో విదేశాల నుంచి తెప్పించుకొనే కొన్ని వరుకు పై దిగుమతి సుంకం పెంచడం, మరి కొన్ని కొత్తవరుకులపైనా దిగుమతి సుంకం విధించడం జరిగింది.

## బలాత్కారంగా స్త్రీని ఎత్తుకొనెళ్ళిన సంఘటన

నగర పోలీసులచే దుండగుల అరెస్టు

హైదరాబాదు, మార్చి 15

ఈ నెల 13వ తేది రాత్రి నగర మధ్యభాగంలో ఒక స్త్రీని అపహరించుకొని వెళ్ళిన ముగ్గురు నిన్న నగర పోలీసులచే అరెస్టు చేయబడి అపహరించబడిన స్త్రీ రక్షించబడినది.

13వ తేది రాత్రి రోషన్‌ఖాన్ అను స్త్రీ గోషామహల్ పోలీస్‌ఖాన వద్దగల ఒక దర్జీ దుకాణంనుండి తిరిగి వస్తుండగా కొందరు గుండాలు దారి కాచి ఆమెను బలవంతంగా టాక్సీలోకి ఎక్కించేశారు. వీధిలో వెళ్ళేవారు నిస్సహాయులై చూస్తుండగానే కారు వెళ్ళి పోయింది. ఒక యువకుడు ఆ టాక్సీ నెంబరు నోట్ చేసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ స్త్రీకి ముగ్గురు పిల్లలు కలరు. ఈమె భర్త సూర్ అలీఖాన్ గూడా బేగంబజారు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పోలీసులు ఆ టాక్సీ జాడతీసి దాని డ్రైవర్‌ను అరెస్టు చేశారు. పోలీసులు డ్రైవర్ సహాయంతో వెదకగా ఆ స్త్రీ ఉప్పల్ వద్ద ఒక గుడిసెలో దొరికింది. ముగ్గురు నలుగురు గుండాలు ఆ స్త్రీని కాపలా కాస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒకని వద్ద కత్తి కలదు.

ఈమెఅందాన్ని చూచి ఒక ధనికుడు కొందరు గుండాలపట్టి ఈ స్త్రీని అపహరించాడని తెలుస్తున్నది. ఈ సందర్భంగా మరికొందరు అరెస్టు చేయబడవచ్చు.

ఐ. ఎన్.టి.యు.సి. రాష్ట్రశాఖ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, మార్చి 15

ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ నవాజ్‌ఖాన్ యిలాపార్కొన్నారు. హైదరాబాద్ రెడిమేడ్ దర్జీల మాన్యుఫ్యాక్చరింగ్ వర్కర్సు యూనియన్ రామ్ దర్జీస్వేస్ యజమానుల మధ్య యీతరుణములో సమ్మాదాన సంబంధాలు నెలకొనడం ఆనందదాయకమని దేశంలో నేడు తలెత్తిన అశాంతికరపరిస్థితుల దృష్ట్యా కార్మికులు పనికృతంగా కృషిచేసినవస్తూత్పత్తిని పెంపు చేయుటకిది దోహదకారిగాగలదని కార్మికులపరిస్థితులు మెరుగుపరచుటకై సంస్థ పాలకవర్గము కృషిచేయగలదని ఆశించుచున్నాను.

తెనాలిపట్టణ గుమాస్తాల సంఘం

తెనాలి, మార్చి 15

కొత్తగా నెలకొల్పబడ్డ తెనాలి పట్టణ వర్తక గుమాస్తాల సంఘం 1926వ సంవత్సరపు ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ అక్టు క్రింద గత నెల 21వ హైదరాబాదులోని ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రార్ వద్ద రిజిస్టరు చేయబడినది. ఈ సంఘానికి అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు వి. వి. వి. గోపాలస్వామి. మువగాల కృష్ణమూర్తి.

# 1963లో రాష్ట్రంలో ఎన్. సి. సి. విస్తరణ పథకం

హైదరాబాదు, మార్చి 15

1963 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు కేడెట్ కోర్ విస్తరణ కార్యక్రమములో భాగంగా 448 నుండి రైఫిల్ మూటింగులో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇప్పుడు ఎన్. సి. సి. రైఫిల్స్ విభాగంలో 8 మంది మాత్రమే లేరు రైఫిల్ బట్టులోకలుపుకొని అన్ని ఎన్. సి. సి. డివిజన్‌లలో 53 వేలమంది కేడెట్లు ఉంటారు

భారతప్రభుత్వం అన్నికళాశాలలలోని ధృఢకాయులగు విద్యార్థులను ఎన్ సి.సి లో చేర్పించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించింది.

ఎన్. సి. సి. విస్తరణ పథకంక్రింద కొత్త కళాశాలలలోని 148 మంది ప్రొఫెసర్లకు శిక్షణఇవ్వబడుతుంది. ఈ 148 సెలక్షన్ పూర్తిఅయింది. వీరికి 17 బాచాలుగాటు ప్రీకమిషన్ ట్రయినింగు ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఇవ్వబడుతుంది.

## డోర్నకల్ - విజయవాడ రైల్వే లైను డబ్లింగ్

19కి.మీ. ఆఖరువరకు పూర్తి

సికింద్రాబాద్, మార్చి 15

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ. మాధవ్ డోర్నకల్ విజయవాడ సెక్షన్ డబ్లింగ్ పని అదేవిధంగా సికింద్రాబాద్ భాజీపేట సెక్షన్ మరియు భాజీపేట, బల్లార్షా సెక్షన్ లో మరి కొంత డబ్లింగ్ పని 1964 వరకు పూర్తి కాగలదని తెలిపారు.

కొన్ని ప్రధాన ప్రయాణీకుల రైళ్ళలో స్లీపర్ కోచీలు ప్రవేశపెట్టబడుతాయన్నారు.

రైల్వే కాడకంధార్ల డివిజనల్ సలహా కమిటి 41వ సమావేశంలో వీరు పై విషయాల వెల్లడించారు. ఈ కమిటీ సమావేశంలో స్టేషన్ల విద్యుదీకరణ ప్లాట్ ఫారం స్టేషన్‌పైకప్పులువేయడం వెయిటింగ్ రూములు హాళ్ళ నిర్మాణం చర్చకు వచ్చాయి.

ఇప్పుడు భాజీయార్డు పునర్ నిర్మింపబడుతున్నది. మౌలాలివద్ద రు. 1.5 కోట్లతో కొత్తగా ట్రాక్ షెడ్ యార్డు నిర్మాణం జరుగుతుంది. రామగుండం స్టేషన్ వద్ద సూలరీకోతో కలుపడానికి కొత్త వైడింగ్ వేయబడింది.

## జాబులను త్వరత్వరగా వేరుచేసే కొత్త పరికరం

న్యూఢిల్లీ, మార్చి 15

ఇప్పటికంటే ఇంకా త్వరత్వరగా జాబులను వేరుచేసే కొత్తరకం పరికరమును బ్రిటన్ జనరల్ పోస్టాఫీస్ తయారుచేయిస్తున్నది. కవర్ల మీద ఓరకం గుర్తులుపెట్టే పద్ధతిలో జాబులను యంత్రమే వేర్వేరుగా ఏరుతుంది. 20 పాయింటాల జాబులను గరటుకు 20,000ల చొప్పున ఏరుతవి.

రెండవసారి జాబులను ఏరడానికి ఎలక్ట్రానిక్ లెటర్ సార్టింగ్ ఇండికేటర్ యొక్కవ్ మెంట్ అనే పరికరమునుపయోగిస్తారు. 144పాయింటాల జాబులను గంటకు 7,000ల చొప్పున ఏరుతవి ఈ పరికరములు. ——

వాచవరం లక్ష్మీనృసింహస్వామి ఉత్సవం

వాచవరం, మార్చి 15

శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయం వాచవరంగుట్ట తా॥ గణపెల్లి 17-8-68 ఫాల్గుణ బ॥ 7 ఆదివారము వాడు లగ్నము తదువరి 24-8-68 పాల్గుణ బ॥ 14 ఆదివారం రథోత్సవం జరుగుతుంది.

## క్రొత్త విశ్వవిద్యాలయాల స్థాపన

ప్రభుత్వంచే కమిటీఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 15

విశ్వ విద్యాలయాల గ్రాంట్ల సంఘం క్రొత్త విశ్వ విద్యాలయాల యేర్పాటు సమ్మతించదు. అయితే తృతీయ పంచవర్ష ప్రణాళికాలకాలములో క్రొత్త విశ్వ విద్యాలయాల యేర్పాటు విషయంయోచించటానికి, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, ఉన్నత విద్యా అవసరాలను, అందుకుగాను లభ్యపడగల వనరులను సమీక్షించి ముందు కొన్ని సంవత్సరాలకు ఒక పథకాన్ని స్థూలముగా సూచించటానికి ఒక కమిటీని యేర్పాటుచేయటం కాంక్షనీయమని విశ్వ విద్యాలయాల గ్రాంట్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థులను బట్టి భావించింది.

ఫలితముగా, 1961 సెప్టెంబర్ లో ప్రభుత్వం ఆకమిటిని యేర్పాటు చేసింది, ఆ కమిటి శాస్త్రీయ నివేదికను సమర్పించింది. ఆ నివేదికలోని సిఫారసులు సమ్మతించబడితే తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలములో మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, మైసూర్, ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో ఒక్కొక్కదానిలో ఒకటిచొప్పున ఆరు ఫెడరల్ విశ్వవిద్యాలయాలు స్థాపించబడుతాయి.

అయితే ఎన్ని విశ్వ విద్యాలయాలను వేర్వేరు రాష్ట్రాలలో యొక్కడెక్కడ యేర్పాటు చేయాల్సిందీ, ఆ తుదినిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే చేయాల్సింది.

రాష్ట్రాలలో క్రొత్త విశ్వవిద్యాలయాల స్థాపన విషయమై శ్రీ సీతారామ్ జైపూరియా అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్- శ్రీమాలి లిఖితపూర్వకముగా యిచ్చిన సమాధానములో ఈ విషయాలు తెలుప బడినాయి.

## పెండి-బంగారు దర్జీకుల హర్తాళ్

హైదరాబాద్, మార్చి 15

ఆరుచనగరాల్లోని పెండి. బంగారు, వజ్రాల వర్తకులు నిన్న తమ దుకాణాలు మూసివేశారు. బంగారం కంట్రోలు నిబంధనలకు నిరసనగా జరిగిన ఈహర్తాళ్ నేడు. రేపుసాగుతుంది. రాజమండ్రిలోకూడా నేడే హర్తాళ్ ప్రారంభమైంది.

దివాన్ దేవిడి వద్ద
17-8-68 ఆదివారం
ఉ॥ 10-0 గం.
గొప్పవేలం అమ్మకం
పెద్ద మొత్తంలోగల రంగూన్ చెక్కపుడ్ దూలములు, వాసములు తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ షీట్లు, ఇనుపకమ్మలు, గర్డర్లు నిర్మాణపు సామాగ్రి, ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరీలు, పైకిట్లు గృహోపకరణ వస్తువులు.
నేడు తనిఖీ.
జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 46111

నిజామ్స్ ప్రయివేట్ ఎస్టేటు మేనేజింగ్ కమిటీ, కార్యదర్శి
ఉత్తరువు ప్రకారం
చార్ మినార్ వద్ద షాకమైదాన్‌ఖాన్‌లోని సర్దార్ మహల్, సింగిల్, డబుల్ అంతస్తులుగల అందమైన బంగ్లా వేలకు రు. 940/- కిరాయ వచ్చుచానిని.
24-8-1968 ఆదివారం ఉ॥ 11-00 గం.
వేలంలో అమ్మబడును
మొదటి వేలంలో పాట పాడియున్న రు. 1,65000/- కాయ వరచవలెను, రెండవసారి వేలం: రు. 2 లక్షలనుండి పాట ప్రారంభించబడును.
జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్ (ఆం-ప్ర)

ముషీరాబాద్ స్టోర్స్ వద్ద ఆర్. టి. సి. వస్తువులను
28-8-1968 ఆదివారం ఉ॥ 9-00 గం॥
వేలం వేయబడును
900×20, 825×20 మరియు ఇతర సైజులలో వేలాది టైర్లు, ట్యూబ్‌లు వరకలాది భాటీపాలు, టమ్మలలోగల బ్యాటరీ స్క్రాప్, కాపర్ మరియు అల్యూమినం బోరింగులు, పాత మోటార్ భాగములు బ్రేక్ డ్రమ్స్ బిల్స్ షాప్స్‌లో వచ్చే మరియు పెద్ద మొత్తములోగల డిల్ పుడ్ స్క్రాప్ రద్దీ భాగితం, సిమెంట్ సంచులు. ఫోర్డ్ మరియు చవర్ లెట్ కొత్త భాగములు, పనిముట్లు వెహికల్ గ్లాసెస్, పేర్స్ పెర్స్ సీట్లు, హాల్ రిక్ శార్డులు, విప్పబడిన బస్సుబాడీలు మరియు వేలాది వస్తువులు గలవు.
అమ్మకమునకు 4 రోజుల ముందుగా తనిఖీ.
జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్- (ఆం. ప్ర.) ఫోన్: 5111.

## ప్రకటన

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు, హైదరాబాద్

జంటనగరాలయిన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ కంస్యూమరులకు, మార్చబడిన రేట్లు 1-8-1968 నుండి అమలులోనికి రాగలవని.

(1) 6-12-68 న ప్రకటించబడిన గెజిట్ ద్వారాయుమ్నూ మరియు

(2) జనవరి, ఫిబ్రవరి 68 నెలల బిల్లులతో పంపిన పేంప్లెట్టుద్వారాయుమ్నూ మరియు

(3) 5-8-68 7-8-68న ప్రకటింపబడిన గోల్కొండ పత్రికల ద్వారాయుమ్నూ తెలియజేయడమైనది. కంస్యూమర్ల గమనికకై ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

(1) క్రొత్త రేట్లు మార్చి 68 నెల జాబితాకు ఏప్రిల్ 1968 లో గుర్తించబడిన వాడికనుండి వర్తింపబడును. (అనగా) ఫిబ్రవరి 68 నెల వాడికయొక్క మీటర్ రీడింగు మార్చి 68లో తీసుకొన్న రోజు నుండి రికార్డు అయిన వాడికకు కొత్త రేట్లు వర్తించును.

(2) ఇది వరకటి టారిఫ్ వ్యవహారం బిల్లు తేదినుండి 14 దినములలో బిల్లును చెల్లించినయెడల కంస్యూమరులకు ఇచ్చినటువంటి డిస్ కౌంటు తీసివేయబడినది. ఆ విధముగా బిల్లు మంజూరుచేసిన నాటినుండి 14 దినములలో కంస్యూమరు సదరుబిల్లు మొత్తము చెల్లించినప్పటికి డిస్ కౌంటు పొందు హక్కులేదు.

(3) కాని బిల్లు తేదినుండి 30 దినములలో బిల్లు చెల్లించుటకు అనుమతించబడినది. 30 దినములలోపల బిల్లు చెల్లించినయెడల సర్ ఛార్జి విధించబడదు.

(4) బిల్లు తేదినాటి నుండి 30 దినములలో పూర్తి బిల్లు చెల్లించని యెడల ఆలస్యమయిన ప్రతివెలకుగాని లేక భాగానికిగాని ఆ యొక్క బిల్లు పైకముమీద 1½ అధిక రుసుము చెల్లించవలసి యుండును.

(5) బిల్లు తేదినుండి 30 దినములలో కంస్యూమరు బిల్లు చెల్లించని యెడల తీవ పేరాలో సూచించిన విధముగా అధిక రుసుము విధింపబడుటయేగాక సర్వీసుకూడా తీసివేయబడవచ్చును. అధిక రుసుము (సర్ ఛార్జి) మరియు వరభరా తీసివేతలను తొలగించుకొనుటకు, 30 దినములలో బిల్లు అంతమా చెల్లించవలయును అని గుర్తుంచుకొనవలసినదిగా కంస్యూమరులకు మనవి చేయడమయినది.

(6) 5వ తేది మార్చి 68 మరియు 7వ తేది మార్చి 1968వ పత్రికటింపబడిన గోల్కొండ పత్రికలలో, క్రొత్త రేట్లు ప్రకారము యిచ్చు బిల్లులలో లోపాయలు ఉన్నప్పటికి తెలియజేయబడవని కంస్యూమరులకు ఇది వరకే తెలియపర్చడ మయినది.

కనుక పాతలోపాయలున్నూ బిల్లులలో సూచించక పోవుటను, లోపాయలు లేనట్లుగా అర్థము చేసుకొనకూడదు. కంస్యూమరులు వారి క్షేమదృష్టితో ఇప్పటివరకు అనుసరించిన పద్ధతిలోని మార్పులను గుర్తించవలసినదిగా మనవి చేయడమైనది.

సం. యన్. భవనాని
సూపరింటెండింగ్ యింజినీర్, అపరేషన్.

## హెవీ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్

(భారత ప్రభుత్వ నిర్వహణలో)

హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్ హైదరాబాద్ - దక్కన్

### టెండర్ నోటీసు నెం. 8/63

హైదరాబాద్ సమీపమున రామచంద్రాపురంవద్ద హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన దిగువ పనుల నిర్వహించుటకు భారత ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైల్వేలు, మిలిటరీ ఇంజనీర్ సర్వీసులలో రిజిస్టరయివున్న కంట్రాక్టర్లనుండి ప్రాజెక్టు ఇంజనీర్ వారి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి, టెండర్ డాక్యుమెంట్లు (మార్చుటకు వీలులేనివి) ప్రాజెక్టు ఇంజనీర్ కార్యాలయం 8-1-174 ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్-4 (ఆం॥ ప్ర) నుండి దగువ నుదాహరించిన పైకం నగదు లేక మనియార్డరుద్వారా చెల్లించి పొందవచ్చును. ఈ పైకం ఏ పరిస్థితిలోను వాపసు యివ్వబడదు టెండర్లు 25-9-1968 సా॥ 15-05 గం॥ తెరువబడును.

| పని పేరు | అంచనా విలువ | డిపాజిట్ పైకము | పూర్తి చేయ వలసినగడువు | టెండర్ డాక్యుమెంట్ల విలువ | టెండర్ల అమ్మకం | టెండర్లు అందజేసే ఆఖరి తేది సమయం |
|---|---|---|---|---|---|---|
| 1¼" (బ. ఆర్. సి) గేజ్ హార్డ్ గ్రానైట్ పూర్తి మెటల్ యొక్క 3" మందపు లేయర్‌తో కేపనత్ హైవే నుండి ఫ్యాక్టరీ ప్రాంతమునకు మెయిన్ అపెన్యూకు వాటర్ బౌండు మెకాడం సర్ ఫేసింగ్ యేర్పాటు. | రు. 32,000/- | రు. 640/- | ఒక నెల | రు. 5/- | 20-8-68 నుండి 28-8-68 | 25-8-1968 |

(సం) ఎన్. రామారావు
ప్రాజెక్టు ఇంజనీర్

# విద్యుచ్ఛక్తిరేట్లు హెచ్చింపుతో పిండిగిర్నీలవారిబాధల పెరుగుదల

## ప్రస్తుత హెచ్చింపు కొనసాగితే కొన్ని పిండి గిర్నీలు మూతపడక తప్పదు

హైదరాబాద్, మార్చి 15

హైదరాబాదు, నిజాం రాష్ట్రాల యొక్క పిండి గిర్నీల యజమానులు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు వారు విద్యుచ్ఛక్తి రేట్లను హెచ్చింపుపై యీ దిగువ విజ్ఞప్తిని చేసుకున్నారు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు విద్యుత్ శాఖవారి క్రొత్త టారిఫ్ (దరఖాస్తు) నోటీసు నిమిత్తము ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఎలక్ట్రిసిటీ రేట్లను పునర్వ్యవస్థీకరణానంతరము మార్చివారు. ఈ రేట్లు 1969 మార్చి మొదటి తారీఖు నుండి అమలుకు వచ్చుచున్నది. పిండి గిర్నీ యజమానులు 4 వ తరగతి (పారిశ్రామిక వస్తు సరఫరా చేయువారు) లోకి వచ్చుచున్నారు. బోర్డువారిచే నిర్ణయింపబడిన ఈ రేట్లు వెంకట పర్యితిపాత్రువరు - అశ్వశక్తికి రు. 2/లకు బదులు పర్తి అశ్వశక్తికి రు. 6/-లు మరియు యూనిటు రేట్లు 20 నయా పైసలు. పర్తి అశ్వశక్తికి (ఇందులో ప్రతి శాతము 15 పర్సెంటు అనగాడిస్కౌంటు శాతం, 10 న్నర నయా పైసలు ప్రతి యూనిటు బదులు 28 నయా పైసల) చేయుటచే ప్రతిశాతము 150 వరకు పెంచబడినది. ఈ క్రొత్త టారిఫులో ఎలక్ట్రిసిటీబోర్డువారుమీటరుకు రెంటును గూడ అదనముగా చేర్చివారు. యిది యింతకు పూర్వము లేదు.

పిండిగిర్నీ యజమానులు 10 అశ్వశక్తిగలఎలక్ట్రిక్ మోటార్లను ఉపయోగిస్తారు. ఈ క్రొత్త టారిఫ్ ప్రకారం వెలకు రు. 21/-లకు బదులు రు. 6-లేల వరకు పెరిగింది; వివరము లిట్లున్నవి:-

రు. 5/- లు 10 అశ్వశక్తి యొక్క కనీసపు గ్యారంటీ చార్జి.
రు. 7.50 పర్చార్జి.
రు. 1.50 మీటరు రెంటు.
రు. 1.00 పై స్విచ్ మేంటెనెన్సు చార్జి
మొత్తం రు. 60-00.

ఇక రెండవ, మూడవ యూనిటు రేట్ల విషయము:

ప్రతి అశ్వశక్తికి 200 యూనిట్లకు పర్తి యూనిటుకు 15 నయా పైసలు.
పర్తి అశ్వశక్తికి 250 యూనిట్లకు పైగా పర్తి యూనిట్‌కు 12 నయా పైసలు.

ఈ నిర్ణయమువలన పిండిగిర్నీ యజమానులకు ఏమీ అనుకూలము కలుగదు. కారణమేమనగా, యూనిటు వాడుక ప్రతివెలకు 250 యూనిట్లకు మించదు.

హైదరాబాదు, నిజాంరాజ్యపు నగరములలో దాదాపు 400 పిండి గిర్నీలున్నవి. వీనిలో సగటున ప్రతి వెలకు 200 యూనిట్ల విద్యుచ్ఛక్తి వాడబడుచున్నది. ప్రతివెలకు సగటున వాడబడు 200 యూనిట్ల విద్యుచ్ఛక్తి దృష్ట్యా గిర్నీ యజమానులు వెలకు రూ 21 లకు బదులు వెలకు రూ 60 లు చెల్లించవలసియుండును.

1952 వ సంవత్సరములో హైదరాబాదు, నిజాంరాజ్యపు నగరములలో దాదాపు 800 పిండిగిర్నీలుండును. రేషనింగు డిస్ట్రిబ్యూటు చేయబడి హైదరాబాదులో రోలర్ఫ్లోరుమిల్లులు స్థాపింపబడినవి- వీటికి నివిలునప్పుడు రోజు ప్రతిమూడు రోలరు ఫ్లోరుమిల్లులకు పిండి తయారుచేసి బజారులలో ప్రజాపంపిణీకునకు అక్కుబటుగాను 100 నుండి 200 వరకుల పర్కారీ గోధుమలు సరఫరా చేయుచుండు ఈ కారణమువ దాదాపు 40 గిర్నీలు ఆపివేయబడినవి. మిగతా 400 గిర్నీలకు ఈ క్రొత్త టారిఫు ప్రకారము ప్రతి శాతము 200 ఎక్కువచేయబడిన ఎలక్ట్రిసిటి చార్జీలను భరించుశక్తి లేదు. ఎలక్ట్రిసిటిబోర్డువారు ఈ క్రొత్త టారిఫును మార్చనిచో పిండిగిర్నీలు అధికసంఖ్యలో మూసివేయబడవలసి వచ్చునే మోయని మాకు భయముగా నున్నది.

పిండిగిర్నీ యజమానులలో ఎక్కువ మంది పెన్షనుపుచ్చుకొనిన ఉద్యోగులు వధవలు మరియు నిమ్నజాతులకు చెందిన కారిగారు అయియున్నారు. వీరిలో ఎక్కువమంది గరతరాన్నులు వీరి జీవనోపాధికి ఇతర మార్గములు లేవు. 10 అశ్వశక్తికల మోటారుపై పిండి కాంట్రాక్టులోడుతో విద్యుచ్ఛక్తి యొక్క తక్కువ శక్తిని వాడుకొందురు. వీరు విద్యుచ్ఛక్తిని దినముపూటనే వాడుకొందురు. ప్రభుత్వమునకు పగటిపూట అదనపు విద్యుచ్ఛక్తి యుండును. పగటిపూట గృహోపయోగమునకు 80 శాతపుసరఫరా అవసరంలేదు. విద్యుచ్ఛక్తిని ఎక్కువలోడు గంటలలో వాడకుండు నియమము నవిపిండిగిర్నీ యజమానులు ఎలక్ట్రిసిటి శాఖా ప్రభుత్వముతో సహకరించుచున్నారు. క్రొత్త టారిఫ్‌లో బోర్డు వారు ఎక్కువ లోడు గంటలు పొడిగించివారు. 19-2 సం॥లు నుండి పర్భుత్వంవారు దేశము చారులకు విద్యుచ్ఛక్తి కోటాను నిర్ణయించినది- ప్రభుత్వము ఈ కోటాను 1962-63 సంవత్సరములలో వాడబడిన విద్యుచ్ఛక్తి దృష్ట్యా తగ్గించవలసియున్నది-ఎక్కువ లోడు గంటలు పొడుగించబడుటవలన మరియు కోటా తక్కువ చేయబడుట వలన, మా వాడకము తక్కువగును. పిండి గిర్నీ యజమానులు వ్యాపారస్థులు, వస్తువులను తయారుచేయువారుకారు. వారు కేవలము పిండి విసిరి, ఒక కూలీవలె ఆ పనికి ప్రతిఫలం కోరుదురు.

ఆహారము యొక్క అవశ్యకత సందర్భమున, ఎలక్ట్రిసిటి బోర్డువారు ఎలక్ట్రిసిటి క్రొత్త టారిఫులో వ్యవసాయ దారులకు ప్రత్యేక సౌకర్యము లనుకలిగించివారు. పిండిగిర్నీ యజమానులవృత్తి గూడా ఆహారముతోసంబంధించి యున్నది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిశాఖనుండి మేము గూడ లైసెన్సు పొంది యున్నాము. సివిల్ సప్లయివారు పిండిచేయు రేట్లను నిర్ణయించి యుండిరి. ఇట్టి లైసెన్సు యొక్క ప్రతి ఇందు మెట తమ అవలోకనమునకు జతపరచబడినది.

ఆహారము యొక్క అవశ్యకత సందర్భమున, ఎలక్ట్రిసిటి బోర్డువారు ఎలక్ట్రిసిటి క్రొత్త టారిఫులో వ్యవసాయ దారులకు ప్రత్యేక సౌకర్యము లనుకలిగించివారు. పిండిగిర్నీ యజమానులవృత్తి గూడా ఆహారముతోసంబంధించి యున్నది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిశాఖనుండి మేము గూడ లైసెన్సు పొంది యున్నాము. సివిల్ సప్లయివారు పిండిచేయు రేట్లను నిర్ణయించి యుండిరి. ఇట్టి లైసెన్సు యొక్క ప్రతి ఇందు మెట తమ అవలోకనమునకు జతపరచబడినది.

పిండిగిర్నీ యజమానులు ఎక్కువ మంది పెన్షనుపుచ్చుకొనిన ఉద్యోగులు వధవలు మరియు నిమ్నజాతులకు చెందిన కారిగారు అయియున్నారు. వీరిలో ఎక్కువమంది గరతరాన్నులు వీరి జీవనోపాధికి ఇతర మార్గములు లేవు. 10 అశ్వశక్తికల మోటారుపై పిండి కాంట్రాక్టులోడుతో విద్యుచ్ఛక్తి యొక్క తక్కువ శక్తిని వాడుకొందురు. వీరు విద్యుచ్ఛక్తిని దినముపూటనే వాడుకొందురు. ప్రభుత్వమునకు పగటిపూట అదనపు విద్యుచ్ఛక్తి యుండును. పగటిపూట గృహోపయోగమునకు 80 శాతపుసరఫరా అవసరంలేదు. విద్యుచ్ఛక్తిని ఎక్కువ లోడు గంటలలో వాడకుండు నియమము నవిపిండిగిర్నీ యజమానులు ఎలక్ట్రిసిటి శాఖా ప్రభుత్వముతో సహకరించుచున్నారు. క్రొత్త టారిఫ్‌లో బోర్డు వారు ఎక్కువ లోడు గంటలు పొడిగించివారు. 19-2 సం॥లు నుండి పర్భుత్వంవారు దేశము చారులకు విద్యుచ్ఛక్తి కోటాను నిర్ణయించినది- ప్రభుత్వము ఈ కోటాను 1962-63 సంవత్సరములలో వాడబడిన విద్యుచ్ఛక్తి దృష్ట్యా తగ్గించవలసియున్నది-ఎక్కువ లోడు గంటలు పొడుగించబడుటవలన మరియు కోటా తక్కువ చేయబడుట వలన, మా వాడకము తక్కువగును. పిండి గిర్నీ యజమానులు వ్యాపారస్థులు, వస్తువులను తయారుచేయువారుకారు. వారు కేవలము పిండి విసిరి, ఒక కూలీవలె ఆ పనికి ప్రతిఫలం కోరుదురు.

ఆహారము యొక్క అవశ్యకత సందర్భమున, ఎలక్ట్రిసిటి బోర్డువారు ఎలక్ట్రిసిటి క్రొత్త టారిఫులో వ్యవసాయ దారులకు ప్రత్యేక సౌకర్యము లనుకలిగించివారు. పిండిగిర్నీ యజమానులవృత్తి గూడా ఆహారముతోసంబంధించి యున్నది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిశాఖనుండి మేము గూడ లైసెన్సు పొంది యున్నాము. సివిల్ సప్లయివారు పిండిచేయు రేట్లను నిర్ణయించి యుండిరి. ఇట్టి లైసెన్సు యొక్క ప్రతి ఇందు మెట తమ అవ



రవీంద్రభారతిలో ప్రదర్శన లిస్తున్న బ్రిస్టల్ ఓల్డు విన్ కంపెని డైరెక్టర్ డేవిస్ శేరి 14వ తేది ఉదయము రిట్టులో విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతున్న చిత్రము.

## ఆయుర్వేద విద్యాభ్యాసకులకు రక్ష

### ఉభయ గోదావరి జిల్లా మండలుల విజ్ఞప్తి

పసిపేదల, మార్చి 15

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి శాఖా సంస్థలైన పశ్చిమ, కృష్ణా గోదావరి జిల్లాల ఆయుర్వేద మండలుల సమావేశము శ్రీ రుద్రపాక విశ్వేశ్వరశర్మ అధ్యక్షతను జరిగింది. కవిరాజ స్వామి పరిజ్ఞానందజీ ప్రారంభరచేశారు. ఉభయ జిల్లా శాఖల కార్యదర్శులు శ్రీ జి. తులసీరామదాసు, యేడిద బంగారయ్య జిల్లా కార్యక్రమములు, పరిస్థితులు వివరించిన తరువాత శ్రీ స్వామీజీ సంఘీభావము, నిర్మాణ కార్యక్రమము గూర్చి ప్రసంగించారు. తరువాత ప్రత్యేక ఆహ్వానముపై వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ మాట్లాడుతూ మహామండలి పదేండ్లకృషిని స్పష్టీకరించి, ఇప్పటికి లభించిన ప్రయోజనములతో తృప్తిపడక, రానున్న కార్యక్రమాలను నిర్విఘ్నముగా నెరవేర్చుకొనుటలో మన ప్రత్యేకత నిరూపించుకొనవలసిన చెప్పారు.

రిజిస్ట్రేషను పొందిన వైద్యులలో పరీక్షలకు రావలసినవారు దాదాపు వాల్గురువేలమంది వుండగా సంవత్సరము నుండి పరీక్షలు జరుగుచున్నా వాల్గు వందలను దైవాధీనముందుకు తాపోవడం అభివృద్ధికి మార్గముకాదని చెప్పారు. ఈ పరీక్షార్థుల కనవసరమైన నుతభవద్దనులు పాత్య గ్రంథములు, గైడ్సు, శిక్షణకు శ్రీలక్ష్మీపతి ఆయుర్వేద గురుకులము మొదలైనవి నిరుపయోగపడినవని చెప్పారు. పోర్కాన్సాహంగా ఏ ఏ యోగించుకొనవలసినదిగా, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకుగాని, తదితర ప్రయివేటు కళాశాలకుగాని.

పాత్య గ్రంథములు ప్రత్యేకముగా పర్కటించి, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను బోధకులుగా నిర్ణయించి ఒకపద్ధతిలో విద్యా విధానము నడపుటకు రావన్న విద్యా సంవత్సరమునుండి ప్రారంభమగుటకు కేంద్ర పర్భుత్వ విద్యా నిర్ణయము త్వరలో ప్రజాభిప్రాయమునకు పెట్టవలసిన అవసరము, గతకమిటీ రిపోర్టులవలె కాలయాపన జరుగుట కూడదని ప్రభుత్వము నర్థించుట నేడు ప్రధాని కార్యక్రమమని, వివిధ విషయములు వెల్లడించారు.

స్వర్గీయ శ్రీ రాజేశ్ బాబు, శ్రీ లక్ష్మీపతిగార్ల ఆత్మశాంతికి ప్రార్థనలు చేయబడినవి. అవసరమైన తీర్మానములు చేయబడినవి.

## జైనారాయణ వ్యాస్‌కు రాజ్యసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మార్చి 15

రాజ్యసభ సభ్యుడు జైనారాయణ వ్యాస్ మృతికి సంతాప సూచకంగా నేడు రాజ్యసభ సమావేశం ఎట్టి కార్యక్రమాన్ని చేపట్టకుండా వాయిదా పడింది.

ఈ రాజస్థాన్ వాయకుని పేదల ఉగ్రవాదుల రాజ్యసభ చైర్ మెన్ జాకీర్ హుసేన్ శ్రద్ధాంజలి సమర్పించిన మీదట సభ్యులందరూ లేచి ఒక నిముషం మౌన ప్రార్థనను జరిపారు.

లోకసభై జతపరచనగు చున్నది.

గృహోపయోగము కొరకు విద్యుచ్ఛక్తి వాడుకొనువారి శాతము 80- ఎలక్ట్రిసిటీబోర్డువారిరేట్లను హెచ్చింపలేదు. విద్యుచ్ఛక్తిని వాడుకొను వ్యవసాయ దారుల శాతము ఒకటియైనను బోర్డు వారికై ప్రత్యేక సౌకర్యముల ప్రసాదించినది. విద్యుచ్ఛక్తిని వాడుకొను వారిలో పిండిగిర్నీ యజమానుల శాతము గూడ ఒకటి మాత్రమే.

మా వృత్తి ఆహారమునకు సంబంధించినది. ఆహార ధాన్యముల ధరలను పెంచుట ప్రభుత్వోద్దేశము కాదు.

కావున మా వృత్తి శ్రేణిని మార్చి మమ్ము పారిశ్రామికసరఫరాదారుల మండిలోలగించి కేటగరీ (వ్యవసాయదారుల)లో చేర్చవలయునని యూనిట్లయొక్క వగటు వాడుక ప్రకారము ఆధమ పక్షమైనగ్యారంటీ చార్జినిర్ణయించవలయునని మేము ప్రార్థించుచున్నాము.

## రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా వివిధ శాఖల లీనీకరణ

న్యూఢిల్లీ, మార్చి 15

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా అవసరమైన వివిధ శాఖల లీనీకరణ కార్యక్రమం దాదాపు పూర్తి అయ్యింది. అనేక సందర్భాలలో అంతిమ నేటాయింపు ఉత్తరువులు జారీ చేయబడినవి.

గెజిటెడ్ ఉద్యోగులశాఖల లీనీకరణ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్, గుజరాతు, మహారాష్ట్ర, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, పంజాబు, రాజస్థాన్‌లలో దాదాపుపూర్తి అయ్యింది. ఆంధ్రప్రదేశ్, గుజరాతు, మహారాష్ట్ర, కేరళ, మద్రాసు, పంజాబు, రాజస్థానులలో నాన్ గెజిటెడ్ ఉద్యోగులశాఖల సమన్వయ కార్యక్రమములో దాదాపు భాగం పూర్తి అయ్యింది.

వచ్చిన విజ్ఞప్తులలో దాదాపు వాటిని కేంద్రీకరణతో సంఘం. రాష్ట్ర సంఘాల సంఘాలు పరిష్కరించడం జరిగింది. వచ్చిన 8,640 విజ్ఞప్తుల విషయంలో కేంద్ర ప్రభుత్వమున్నూ, 8,248 విజ్ఞప్తులలో 8,219 విజ్ఞప్తుల విషయములో రాష్ట్ర ప్రభుత్వాలున్నూ ఉత్తరువులు జారీచేయడం జరిగింది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణమూలముగా ఇబ్బంది జరిగిన గెజిటెడ్ ఉద్యోగుల విజ్ఞప్తులనుపరిశీలించేందుకు రాష్ట్ర సంఘ సంఘాలున్నూ ఏర్పాటు చేయబడ్డాయి.

## శంకరంపేటలో కలరా: ముగ్గురి మృతి

(మా.వి)

జోగిపేట, మార్చి 15

శంకరంపేట గ్రామములో కలరా వ్యాధి వ్యాపించి యీనెల 10, 11 తేదీల్లో ముగ్గురు మరణించినట్లు 16 వందలమందికి టీకాలువేసినట్లు తెలుస్తున్నది. సమీపములోవున్న అల్లాదుర్గము ప్రజలు ఆందోళనచెందుతున్నారు. ఆందోళ కాలూకాలో అనేక గ్రామాలలో యీవ్యాధిసోకి యింతవరకు పదముగ్గురు మరణించినట్లు కూడా సమాచారం అందింది. ఆరోగ్యశాఖవారు మారు మూల గ్రామాలలోకి కూడావెళ్ళి టీకాలు వేసి, మాతులలో మందులుపోసివ్యాధి వ్యాప్తిని నిరోధించాలని కోరబడుతున్నది.

## ఫ్రాన్స్ భూగర్భ అణ్వాస్త్ర ప్రయోగం

### ఆదివారము నాడు జరుగగలదట

ప్యారిస్, మార్చి 15

పసిఫిక్‌లోని హోగర్ కొండల్లో ఫ్రెంచి ప్రభుత్వము తన భూగర్భ అణ్వాస్త్ర ప్రయోగాన్ని వచ్చే ఆదివారము జరుపగలదని అధికార వర్గాల ద్వారా నేడు తెలిసినది. ఈ ప్రయోగము ఎనిమిదవ ప్రయోగము అని కూడా తెలుస్తున్నది.



లండన్‌లోని భారతీయులు సెయింట్ పాల్ క్రమ్ చాన్ హాలులో సరస్వతీపూజ కూడా జరుపుతూ ఉంటారు.

## ఆంధ్రప్రదేశ్‌లో నూలు మిల్లులు

### 2.ని స్థాపించడానికి లైసెన్సుల మంజూరీ

హైదరాబాదు, మార్చి 15

మూడవ ప్రణాళిక కాలంలో 20 నూలు మిల్లుల స్థాపనకు లైసెన్సులు ఇవ్వబడినవని వీరిలో మూడు సహకార రంగంలో ఎర్పాటు చేయుటకు అనుమతించినట్టవని నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో తెలిపారు. గుంతకల్లులోని ఆంధ్రోదయ రేటెక్ స్పిన్నింగ్ మిల్లును గూర్చి ప్రస్తావిస్తూ ఈ మిల్లులో గత సంవత్సరము జూన్ వరకు 16 వేల 5 వందల కర్రుళ్ళు అమర్చబడినవని దీనిలో అదే కాలంలో 6 వేల 7 వందల వేళ్ళ నూలు ఉత్పత్తి అయిందని ఈమొత్తం నూలు ఆంధ్రదేశేతర సహకార సంఘానికి విక్రయించబడినదని తెలిపారు వీరు.

## నర్సరావుపేట శాసన సభ్యుని ఎన్నికపై పిటిషన్ కొట్టివేత

(గోలకొండ విలేఖరి)

బందరు, మార్చి 15

గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసన సభకు ఎన్నికయిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చావలిపుడుగు రామయ్యచౌదరి ఎన్నికను సవాలుచేస్తూ శ్రీ కొత్తూరు వెంకటేశ్వర్లు (స్వతంత్రపార్టీ) తదితరులు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను కొట్టివేస్తూ కృష్ణా ఎన్నికల ట్రిబ్యునల్, జిల్లాజడ్జి శ్రీ ఎం. ఎ. జబ్బార్ తీర్పు చెప్పారు.

ఈ ఎన్నికల పిటిషన్ మొదట గుంటూరు ఎన్నికల ట్రిబ్యునల్ విచారణకు పంపబడింది. కాని తరువాత న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిటి దీనిని కృష్ణాజిల్లా ట్రిబ్యునల్‌కు బదిలీ చేసింది.

## మాకుతెలిసిన వివరణలు ఒక్క పద్ధతివే

### మార్షల్ చెన్ యీ ప్రకటనకు భారత ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 15

"కొలంబో ప్రతిపాదనలకు ఒకే వివరణలు భారత ప్రభుత్వానికి తెలుసు. సింహళ ప్రధాని శ్రీమతి బండారు నాయకే స్వయంగా తెలియజేసిన వివరణలే అవి" అని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ టెలివిజన్ ఇంటర్వ్యూలో కొలంబో ప్రతిపాదనలకు రెండు కాల వివరణలున్నట్లు పేర్కొన్నందున ఆ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ భారత విదేశాంగశాఖ ప్రతినిధి మరోరకం వివరణలున్నవి విషయం తమకేమీ తెలియదన్నారు.

## దక్షిణకొరియా ప్రభుత్వం రాజీనామా

సియోల్, మార్చి 15

దక్షిణకొరియా ప్రభుత్వము గత రాత్రి రాజీనామా చేసింది.

దక్షిణకొరియా సుప్రీం కౌన్సిల్ అధ్యక్షుడు జనరల్ చుంగ్ హీ పార్కుకు మంత్రిమండలి రాజీనామా లేఖను అందజేస్తూ గతవారము రైతపడిన ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాట్లకు నైతిక బాధ్యతను గుర్తిస్తూ తాము వైదొలుగుతున్నట్లు తెలిపింది.

ఈ తిరుగుబాటు సందర్భముగా గత వారములో సుప్రీం కౌన్సిల్ విదేశవ్యవహారాల రక్షణ సంఘ మాజీ అధ్యక్షుడు జనరల్ యూన్ పోసన్ కిం, పలుగురు అధికారులు, పలుగురు పౌరులు అరెస్టుచేయబడ్డారు- ఇంకా 21మంది కూడా అరెస్టయినట్లు తరువాత ప్రకటించబడింది.

## పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు ఎం.ఎల్.ఏ అరెస్టు

కలకత్తా, మార్చి 15

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఖాజాన్ రాయ్ చౌదరి యీ వేళ పశ్చిమబంగమునుండి రైతుకిరాగానే అరెస్టు చేయబడ్డాడు-

ఈ అరెస్టువల్ల పార్టీ ప్రస్తుత నాయకుడు శ్రీ సోమనాథలాహిరీ అసెంబ్లీలో తెలుపుతూ అసెంబ్లీలో ప్రకటిరిచాడు. స్పీకర్ శాసనీ విషయము పరిశీలిస్తానన్నారు.

## చైతన్యవస్త్రుల ఉత్పత్తుల ఎగుమతి స్కీము

న్యూఢిల్లీ, మార్చి 15

చేతివస్త్రుల ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి స్కీమును సవరించడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని అంతర్జాతీయ వ్యాపార మంత్రి మహాయాయిషా లోకసభలో హెచ్-సి- హెడా వేసిన ప్రశ్నకు సమాధానముగా తెలిపారు-

## ఇండియాకు చైనానౌక

### తమ వారిని తీసుకుపోయే నిమిత్తము రాక

పెకింగు, మార్చి 15

భారతదేశంలోని చైనావారిని స్వదేశానికి రప్పించుకొనేందుకై యీ నెలలో చైనా ప్రభుత్వం ఒక నౌకను పంపబోతున్నది- ఈ విషయములో తగు సౌకర్యాలు కల్పించాల్సిందిగా చైనా ప్రభుత్వం భారత ప్రభుత్వవిదేశాంగశాఖకు వర్తమానము పంపింది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఎజంటు ఫోన్ నెం 4412

హైదరాబాద్, మార్చి 15

(క్వింటల్ ధరలు)

| (క్వింటల్ అంటే 100కిలోగ్రాములు) | | |
|---|---|---|
| పాలకులబియ్యం | 50-00 | 51-50 |
| గుజ్జలు | 51-00 | 59-00 |
| నెంబి నెంబర్లు | 50-00 | 53-00 |
| దొడ్డుబియ్యం | 49-00 | 50-50 |
| బసంగి | 48-00 | 50-00 |
| జానకరాంలు | 52-00 | 54-00 |
| బంగారుతీగెలు | 64-00 | 65-00 |
| గొట్టెబియ్యం | 45-00 | 48-00 |
| 24 నెంబర్లు | 66-00 | 68-00 |
| ఎస్.టి.టి.బియ్యం | 65-00 | 61-00 |
| కొత్తసాంబర్లు | 59-00 | 61-00 |
| పాతసాంబర్లు | 64-00 | 76-00 |
| కుసుమబియ్యం | 58-00 | 60-00 |
| పచ్చజొన్నలు | 82-00 | 88-50 |
| చట్టిజొన్నలు | 27-00 | 82-00 |
| తెల్లజొన్నలు | 37-00 | 48-00 |
| పసుపు | 120-00 | 125-00 |
| కందులు పెద్దవి | 52-00 | 55-80 |
| కందులు చిన్నవి | 44-00 | 47 50 |
| మినుములు | 60-00 | 64-50 |
| సెనగలు | 42-00 | 43-10 |
| పెసలు | 42-00 | 43-10 |
| ఉలవలు | 24-50 | 28-00 |
| తెల్లం | 50-00 | 61-00 |
| మిరపకాయలు | 160-00 | 240-00 |
| చింతపండు | 48-00 | 70-00 |
| వుల్లిగడ్డ | 20-00 | 25-00 |
| యెల్లిగడ్డ | 60-00 | 76-00 |
| తెల్లనువ్వులు | 85-00 | 108-00 |
| ఆముదాలు | 55-00 | 58-00 |
| ధనియాలు | 48-00 | 55-00 |
| కుసుమలు | 40-00 | 48-00 |
| ఇలాకిపల్కు పెద్దది | 88-00 | 91-00 |
| ఇలాకిపల్కు నం॥ 18 | 65-00 | 66-50 |
| బిన్నిగోధుమలు | 54-00 | 65-00 |
| కర్ణాటకిగోధుమలు | 48-00 | 61-00 |
| కందిపప్పు పెద్దది | 72-00 | 78-00 |
| కందిపప్పు చిన్నది. | 62-00 | 68-00 |
| పెసరపప్పు | 58-00 | 55-00 |
| మినుపపప్పు | 90-00 | 92-00 |
| పెసరపప్పు | 62-00 | 68-00 |
| వల్కు మూడె 10 కిలో | 15-12 | 15-19 |
| కర్ణి పిండి | 23-00 | 25-25 |
| అనుములు | 88-00 | 89-00 |
| పత్తిగింజలు | 85-00 | 86-00 |

## ఆర్థికప్రాతిపదికపై వెనుకబడిన తనం నిర్ధారణకు పంజాబు ముందంజ

చండీగఢ్, మార్చి 15

ఏడాదికి వెయ్యిరూపాయల ఆదాయము ఉండేవారినికూడా ఇకమీదట పంజాబులో వెనుకబడిన వర్గంవారుగా వర్గీకరిస్తారు.

ముసుపటివరకు కులము, వర్గము ప్రాతిపదికపై వెనుకబడిన తనము నిర్ణయించే పద్ధతి ఇప్పుడు పంజాబు రాష్ట్రములో తొలగించబడిందని విధానసభలో నేడు హరిజనాభ్యుదయ శాఖమంత్రి ప్రకటించారు. ఈమాటన నిర్ణయము ప్రకారము బ్రాహ్మణులైనా సరే ఆర్థికముగా వెనుకబడి ఉంటే వారిని వెనుకబడిన తరగతుల్లో చేర్చడం జరుగుతుందని మంత్రి గురుబచనసింగ్ స్పష్టపరిచారు. ఈ వెనుకబడిన తరగతుల క్రిందికి వచ్చే వారందరికీ రాష్ట్రప్రభుత్వము కల్పించే సౌకర్యాలన్నీ వర్తిస్తాయి.

మంత్రి గురుబచన్ సింగు ఈప్రకటన చేయగానే విధానసభలో హర్షధ్వనులు చెలరేగాయి.


ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కార్యాలయం
బషీర్‌బాగ్‌రోడ్. హైదరాబాద్-1.

## టెండర్ నోటీసు

పై ఫొటోలో చూపబడిన పనులకు బోర్డులో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి హౌసింగ్ ఇంజనీర్‌చే సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. గ్రూప్ I & II :- అంచనా ఖరీదు రు: 1,68,900/- మరియు చెల్లించవలసిన డిపాజిట్ రు: 8,888/- ప్రతిగ్రూప్‌లోను ఎక్కువ ఆదాయవర్గ గృహనిర్మాణపు పథకముక్రింద 8 గదుల ఇండ్లు 14 నిర్మాణం: గ్రూప్ III :- అంచనా ఖరీదు రు: 2,08,050/- మరియు డిపాజిట్ పైకం: రు. 5,201/- ప్రకారం ఎక్కువ ఆదాయవర్గ గృహనిర్మాణపు పథకముక్రింద 8 గదుల ఇండ్లు 19 నిర్మాణం: గ్రూప్ IV అంచనా ఖరీదు రు. 1,45,800/- చెల్లించవలసిన డిపాజిట్ పైకం: రు. 8,645/- ప్రకారం తక్కువ ఆదాయవర్గపు గృహనిర్మాణ పథకముక్రింద 2 గదుల ఇండ్లు 16 నిర్మాణం. గ్రూప్ V. అంచనాఖరీదు రు: 1,87,700/- మరియు చెల్లించవలసిన డిపాజిట్ రు: 8,449/- ప్రకారం తక్కువ ఆదాయవర్గపు గృహనిర్మాణ పథకముక్రింద 2 గదుల ఇండ్లు 17 నిర్మాణం. గ్రూప్ VI :- అంచనాఖరీదు రు: 66,500/- చెల్లించవలసిన డిపాజిట్ రు: 1,888/- ప్రకారం తక్కువ ఆదాయవర్గపు గృహనిర్మాణ పథకంక్రింద (ట్విన్ ఫ్లాట్స్) ఎస్. ఆర్. టి.పి. 14 నిర్మాణం.

గుర్తించినప్పటి నుండి 8 మాసములలోపున పనులు పూర్తి చేయవలెను. కంటాక్టు 3-3 ప్రారంభో పొందవలెను. పైన పేర్కొనబడిన ప్రతివనికి టెండరు డాక్యుమెంట్లు హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయము నుండి 8-4-68 నుండి 11-4-68 మధ్యన ఆఫీసు పనిరోజులలో రు: 12-75 న. పై. చెల్లించి పొందవచ్చును. (2) టెండర్లు 17-4-68 సా॥ 3-0 గం॥ వరకు హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయమునకు అందజేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 3-30 గం॥ తెరువబడును. (3) ప్లాన్లు, డిజైనులు, స్పెసిఫికేషన్స్, మెడ్యూళ్ళు మొదలగువాటిని హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డునుండి పై గడువులోపల పొందవచ్చును. (4) టెండర్ డాక్యుమెంట్ల అమ్మకమునకు దరఖాస్తులు 31-3-68 తరువాత తీసుకోబడును. (5) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపగల కంటాక్టర్లు మాత్రమే పనికి టెండరు పంపుటకు అర్హులు. (6) కంటాక్టు అంగీకరించుటకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు అధికారము కలిగియున్నది. ఏ కారణము చూపక అంగీకరించిన టెండర్ల నన్నిటిని నిరాకరించు హక్కు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డుకు గలదు.

హౌసింగ్ ఇంజనీర్.



తేలిక వాయిదాలపద్ధతి

టెల్‌రాడ్ రేడియోలు

6 వాల్యులు - 3 బాండ్లు
డి 2688 ఎ. సి. మోడల్

నెలకు రు. 28 మాత్రమే
తొలిపర్యాయం రు. 118 కట్టాలి.



ఓరియంట్ పంఖాలు
బుష్ మరియు పేయ్ రేడియోలు
హింద్ సైకిళ్లు
ఇంకా
హంబర్ కుట్టుమిషన్లు కూడా లభించును.

ఇతర వివరాలకు సంప్రదించండి:

హైర్ పర్చేజి ప్రొమోటర్స్

బ్యాంక్ స్ట్రీట్
(బ్యాంకాఫ్ ఇండియా లిమిటెడ్ ఎదురుగా)
సుల్తాన్‌బజార్, హైదరాబాద్
(ఫోన్: C/o 43261)

మహాత్మాగాంధీరోడ్
సికింద్రాబాద్
(ఫోన్ : 78871)



గోలకొండ పత